ప్రజాశక్తి

మంగళవారం 8 జులై 2025

8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

కౌలు రైతులకు రుణాలందేనా?

- గతేడాది లక్ష్యం రూ.200 కోట్లు, ఇచ్చింది రూ.40 కోట్లు
- ఈ ఏడాది లక్ష్యం రూ.180 కోట్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న కౌలు రైతులకు మాత్రం న్యాయం జరగడం లేదు. కౌలు రైతులను ఆదుకునే విషయంలో ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు చెప్పే మాటలకు పొంతన ఉండటం లేదు. తమ కష్టాలు ఏ ప్రభుత్వానికి పట్టడంలేదంటూ కౌలు రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు కారణం ఈ ఏడాది కౌలు రైతు రుణ లక్ష్యంలో కోత పెట్టడమేనని స్పష్టమవుతుంది. గత ప్రభుత్వ హయాంలో పలు సౌకర్యాలు కోల్పోయిన కౌలు రైతులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతైనా తమ పరిస్థితుల్లో మార్పులు వస్తాయని ఆశించినా ఫలితం కనబడటం లేదు. అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు రూ.20 వేలు ప్రతి ఏటా ఆర్థిక సహాయం అందిస్తామని ఎన్నికల ముందు ఓట్ల కోసం కూటమి పెద్దలు హామీ ఇచ్చారు. దీంతో కౌలు రైతులు కూడా ఎంతో ఆశ పడ్డారు. తాము పెట్టే పెట్టుబడికి ఎంతో కొంత ఆసరా అవుతాయని భావించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా నేటికీ రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలేదని వాపోతున్నారు. ఈ నేపథ్యంలో కౌలు రైతులందరికీ పూర్తిస్థాయిలో సిసిఆర్ కార్డులు జారీ చేయకపోగా చేసిన వారికి సైతం పూర్తి స్థాయిలో రుణాలు అందించడం లేదు.

కృష్ణాజిల్లాలో ఈ ఏడాది 1.53 లక్షల హెక్టార్లలో ఖరీఫ్ సాగు లక్ష్యంగా వ్యవసాయ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. జిల్లాలో మొత్తం అధికారిక (మిగతా 2లో)

ఎటిఎం మోడల్‌తో నిత్యం ఆదాయం

- పెరటి, మిద్దె తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలి
- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ

కూరగాయల పెంపకాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ

ఏడాది పొడవునా ఆదాయం వచ్చేలా ఏటీఎం (ఎనీ టైమ్ మనీ) విధానంలో కూరగాయలు, ఆకుకూరలను పండించే విధానంపై పెద్దఎత్తున రైతులకు అవగాహన కల్పించి, ప్రోత్సహించాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ, ప్రజా భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయం (ఏపీ సీఎన్‌ఎఫ్) విభాగాల ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఏడు సెంట్ల విస్తీర్ణంలో 22 రకాల విత్తనాలతో ఏటీఎం మోడల్ కూరగాయల పెంపకాన్ని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి కలెక్టర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రసాయనిక ఎరువులను విడనాడి రైతులు ప్రకృతి వ్యవసాయం బాట పట్టేలా ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. రసాయన ఎరువుల జోలికి వెళ్లకుండా బీజామృతంతో విత్తన శుద్ధి, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, అగ్నాస్త్రం, పంచగవ్య తదితర ప్రకృతి సేంద్రీయ విధానాలను ఉపయోగించాలన్నారు. తద్వారా ఆరోగ్యకరమైన కూరగాయలు, వ్యవసాయ (మిగతా 2లో)

సార్వత్రిక సమ్మె నేపథ్యంలో

9న విజయవాడలో భారీ ర్యాలీ, బహిరంగ సభ

ప్రజాశక్తి-విజయవాడ: ఈ నెల 9న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా విజయవాడ నగరంలోని వన్‌టౌన్ రథం సెంటర్ నుంచి లెనిన్ సెంటర్ వరకు కార్మికుల, రైతుల భారీ ప్రదర్శన, అనంతరం బహిరంగ సభ నిర్వహించాలని ఎన్టీఆర్ జిల్లా కార్మిక సంఘాలు నిర్ణయించాయి. ఈ మేరకు సోమవారం బిఆర్‌టిఎస్ రోడ్డులోని సిఐటియు నగర కార్యాలయంలో కార్మిక సంఘాల నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయా సంఘాల నేతలు మాట్లాడుతూ బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు రథం సెంటర్లో కార్మిక ప్రదర్శన ప్రారంభమవుతుందని తెలిపారు. నాలుగు లేబర్ కోడ్లు, నూతన వ్యవసాయ మార్కెట్ విధానానికి వ్యతిరేకంగా, కౌలు రైతు చట్టం, రుణ విమోచన చట్టం, అన్ని పంటలకు కనీస గిట్టుబాటు ధర చట్టం, కనీస వేతన చట్టం తదితర అంశాలు చట్టబద్ధం చేయాలని కోరుతూ జరిగే ఈ సమ్మెలో కార్మికులు, రైతులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. బడా కార్పొరేట్ కంపెనీలకు లాభాలు దోచిపెట్టేందుకు చట్టాలు చేయడం కాదని, కార్మిక, రైతు, కౌలు రైతు, వ్యవసాయ కూలీల సంక్షేమం, అభివృద్ధి, జీవనోపాధి, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వాలు పాటుపడాలని కోరారు. కేంద్రంలో బిజెపి మూడోసారి (మిగతా 2లో)

సమాజాభివృద్ధే లక్ష్యంగా 'తొలి అడుగు'

మంత్రులు కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్

సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా), గన్నవరం

సమాజాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో తొలి అడుగు వేశామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో బందరులోని 45, 46 డివిజన్లలో సోమవారం జరిగిన కార్యక్రమంలో రవీంద్ర, విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులో రవికుమార్ పాల్గొన్నారు. మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో ధాత్రి సెలబ్రేషన్స్ భాగస్వామ్యంతో డివిజన్లోని పలు ప్రాంతాల్లో రవీంద్ర మొక్కలు నాటారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి ప్రజల వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సమస్యల్ని సత్వరమే పరిష్కరించడం లక్ష్యంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి రూపకల్పన చేశామని తెలిపారు. ప్రజల నుండి వినతులు స్వీకరించి, వాటిని పరిష్కరించాల్సిందిగా అధికారులకు సూచించారు. రాష్ట్రాన్ని పేదరికం నుండి విముక్తి కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పి4 కార్యక్రమానికి రూపకల్పన చేసిందన్నారు. అదే సమయంలో గ్రామస్థాయిలో సమస్యల పరిష్కారం, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. వ్యవవసాయం, పరిశ్రమలు, సర్వీస్ సెక్టార్, పర్యాటక రంగాల ఆదాయం పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. అందుకోసం జిల్లా, నియోజకవర్గం, మండలం, డివిజన్ వారీగా ప్లానింగ్ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలో ఉన్న గోల్డ్ కవరింగ్, చేనేత, పర్యాటక రంగంపై ప్రత్యే శ్రద్ధ చూపిస్తున్నామన్నారు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలంటే సాగునీటి సమస్యలు లేకుండా చూసుకునేలా వ్యవసాయ (మిగతా 2లో)

మాజీ ఎంఎల్‌ఎ వంశీకి అస్వస్థత

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వంశీ

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మరోసారి అస్వస్థతకు గురయ్యారు. సోమవారం విజయవాడ బందర్ రోడ్డులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ఆయన చేరారు. ముక్కులో ఒక రంధ్రం పూడుకుపోవడంతో శ్వాస తీసుకోవడానికి ఆయన ఇబ్బంది పడుతున్నారు. సబ్ జైల్లో ఉండగా కొన్నిసార్లు తీవ్ర ఇబ్బందికి గురవటంతో ప్రభుత్వాసుపత్రితో పాటు ఆయుష్ ఆసుపత్రిలోనూ చికిత్స పొందారు. బెయిల్ మీద బయటకు వచ్చిన తర్వాత ఆయన తెలప్రోలులోని గృహంలో ఉంటున్నారు. ప్రతిరోజు గన్నవరం, హనుమాన్ జంక్షన్, వీరవల్లి ఆత్కూరు పోలీస్ స్టేషన్లలో కోర్టు ఆదేశాల మేరకు వివిధ కేసుల నిమిత్తం హాజరవుతున్నారు. ప్రతి శనివారం ఆయా పోలీస్ స్టేషన్లకు వెళ్లి సంతకాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన అస్వస్థతకు గురికావడంతో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. వైద్యులు వంశీకి అన్ని పరీక్షలు నిర్వహించి ముక్కులో రంధ్రం పూడుకుపోయిందని, అందువల్ల శ్వాస తీసుకోవడం ఇబ్బంది అవుతుందని గుర్తించారు. వెంటనే ఆపరేషన్ చేయాలని చెప్పారు. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాలని సలహా ఇచ్చారు. ఈ నేపథ్యంలో సోమవారం తీవ్ర జ్వరంతో పాటు గాలి పీల్చుకోవడానికి ఇబ్బంది రావడంతో బందర్ రోడ్డులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. ముక్కు ఆపరేషన్‌కు అవసరమైన పరీక్షలు చేస్తున్నామని, ఆయన బాగానే ఉన్నారని, భయపడాల్సిన అవసరం లేదని వైద్యులు తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

కౌలు రైతులకు రుణాలందేనా?

లెక్కల ప్రకారం సుమారు 2.50 లక్షల మంది రైతులు ఉన్నారు. వీరిలో కౌలు రైతులు సుమారు 50 వేల మంది ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే వాస్తవ లెక్కలకు అధికారిక లెక్కలకు మధ్య భారీ వ్యత్యాసం ఉంటుంది. రైతుల జాబితాలో లక్ష మందికి పైగా కౌలు రైతులే వాస్తవ సాగుదారులుగా ఉన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం వాస్తవ సాగుదారులను కౌలు రైతులుగా పరిగణించడం లేదు. ఇలా కౌలు రైతులకు అన్ని విధాలా నష్టం జరుగుతున్నట్లు తెలుస్తోంది. గతేడాది కౌలు రైతులకు 68 వేల సిసిఆర్‌సి కార్డులిచ్చి రూ.200 కోట్లు రుణాలివ్వాలని నిర్ణయించారు. అయితే బ్యాంకులు 8,565 మంది రైతులకు రూ.40 కోట్లు మాత్రమే రుణాలు మంజూరు చేసి చేతులు దులుపుకున్నాయి. ప్రభుత్వాలు, బ్యాంకులు ప్రతి సంవత్సరం ఖరీఫ్ ప్రారంభానికి ముందు నుంచి ఈ కార్డులను మంజూరు చేయాల్సి ఉంది. ప్రస్తుతం ఈ ప్రక్రియ నత్తనడకన సాగుతోందనే విమర్శలు రైతుల నుంచి వినిపిస్తున్నాయి. ఈ ఏడాది సిసిఆర్ కార్డులు 70,500 ఇవ్వాలని లక్ష్యంగా తీసుకోగా ఇప్పటివరకు సుమారు 32 వేల మందికి మాత్రమే ఇచ్చారు. మిగిలిన వారికి ఎప్పటిలోగా పూర్తిస్థాయిలో కార్డులు ఇస్తారనేది వ్యవసాయ శాఖ అధికారులే రైతులకు సమాధానం చెప్పాల్సి ఉంది.

పూర్తిస్థాయిలో మంజూరు కాని రుణాలు?

ఖరీఫ్ సాగు మొదలైన వెంటనే రుణాలు మంజూరు చేయాల్సి ఉంది. ఇప్పటికే జిల్లాలో సాగు పనులు అనేక చోట్ల మొదలైపోయాయి. సిసిఆర్ కార్డుల జారీలో జాప్యం వల్ల రుణాల మంజూరు సైతం ఆలస్యమవుతుంది. గతేడాది రూ.200 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా తీసుకోగా 8,565 మంది రైతులకు 40 కోట్లు మాత్రమే రుణాలు ఇవ్వగలిగారు. రుణాల కోసం ఆశగా ఎదురుచూసిన పలువురు కౌలు రైతులకు నిరాశ తప్పలేదు. పూర్తిస్థాయిలో రుణాలు అందించాలని కోరుతున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వెంటాడుతోందనే అపోహలు రైతుల్లో ఉన్నాయి.

ఈ ఏడాది తగ్గిన రుణ లక్ష్యం

కౌలు రైతుల పట్ల ప్రభుత్వాలకు ఎంత ప్రేమ ఉందో రుణ లక్ష్యాన్ని బట్టి అర్థం అవుతుంది. ప్రతి ఏడాది రుణాల లక్ష్యాలకు కోతలు విధిస్తూ వారి పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూనే ఉంది. గతేడాది 200 కోట్లు లక్ష్యం కాగా ఆది ఈ ఏడాది 180 కోట్లకు తగ్గింది. అసలు తీసుకునే లక్ష్యాలే తక్కువ మళ్లీ ప్రతి ఏడాది వాటిలో కోతలు పెట్టుకుంటూ వెళితే కౌలు రైతులకు ఏ విధంగా న్యాయం జరుగుతుందో ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ ఏడాది జిల్లాలో 70,500 సిసిఆర్‌సి కార్డులిచ్చి వీటి ద్వారా 180 కోట్లు రుణాలివ్వాలని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన బ్యాంకర్ల సమావేశంలో నిర్ణయించారు. అయితే ఇప్పటి వరకు 32 వేల కార్డులు మాత్రమే మంజూరు చేసినట్లు తెలుస్తోంది. వీరికి రూ.9 కోట్లు మాత్రమే రుణాలు మంజూరు చేశాయి. కార్డులున్నా అనేక మందికి రుణాలు అందడం లేదు. ఇలా కౌలు రైతుల ప్రయోజనాలు కేవలం మాటల వరకే పరిమితమవుతున్నాయి. ఆచరణలో మాత్రం అవి ఎక్కడా అమలుకు నోచుకోవడం లేదు. ఈ ఏడాదైనా ప్రభుత్వాలు, బ్యాంకులు కౌలు రైతుల రుణాల్లో లక్ష్య సాధనకు చిత్త శుద్ధి చూపాలని పలువురు కౌలు రైతులు ముక్త కంఠంతో కోరుతున్నారు.

సమాజాభివృద్ధే లక్ష్యంగా 'తొలి అడుగు'

చెరువుల్ని యుద్ధ ప్రాతిపదికన బాగు చేయిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్ష, కారదర్శులు లోగిశెట్టి వెంకటస్వామి, బచ్చుల అనిల్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ బాబాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎనికేపాడులో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సంవత్సర కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తుందన్నారు. గన్నవరం నియోజకవర్గంలో ఎక్కువ మంది ఇళ్ల స్థలాలు కావాలని అడుగుతున్నారని ఈ విషయం ఇప్పటికే ప్రభుత్వం దృష్టిలో ఉందని చెప్పారు. అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు గడ్డల చిన్న రామారావు, చాగంటి కృష్ణ, కోనేరు సందీప్, కోనేరు పెద్దబాబు, మాజీ సర్పంచ్ వారికూటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి వినతులు స్వీకరణ

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) సమావేశానికి జిల్లా అధికారులు సమయపాలన పాటించకుంటే సస్పెన్షన్ చేసేందుకు వెనుకాడబోమని, ఉదయం 9.30 గంటలకల్లా గ్రీవెన్స్ హాల్‌కు అధికారులు చేరుకోవాలని, ఆలస్యమైతే వేటు తప్పదని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు కొందరు అధికారులు సమావేశానికి ఆలస్యంగా రావడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఒకింత అసహనానికి గురై ఆలస్యంగా చేరుకున్న అధికారులకు తుది హెచ్చరికలు జారీచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందస్తు అనుమతి లేకుండా ఆలస్యంగా వచ్చినా, గైర్హాజరైనా అధికారులను సస్పెండ్ చేయడం జరుగుతుందన్నారు. సమయపాలన అధికారుల పనితీరుకు కొలమానమని అన్నారు. అనంతరం ప్రజల నుంచి 138 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు.

ప్రతి ఫిర్యాదును అధికారులు క్షుణ్ణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం విఎంసి ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్‌లో గ్రీవెన్స్‌ను ప్రధాన కార్యాలయంలో నిర్వహించడమే కాకుండా జోనల్ కార్యాలయం జరిగే కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా మొత్తం 22 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ కమిషనర్ కార్యాలయంలో డిసిపి ఉదయారాణి అర్జీలను స్వీకరించారు. వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 62 ఫిర్యాదులు అందాయి. అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలను ఆదేశించారు.

కొండ ప్రాంత వాసులను తరలించండి : ధ్యానచంద్ర

ప్రజాశక్తి-విజయవాడ: వర్షాకాలం దృష్ట్యా కొండ ప్రాంతంలో ప్రమాదకరమైన నివాసాలలో నివసిస్తున్న ప్రజలను వెంటనే తరాలించాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. స్థానిక పంజా సెంటర్, చిట్టినగర్, కబేళా, లేబర్ కాలనీ, వర్క్ షాప్ రోడ్, కుమ్మరిపాలెం సెంటర్ ప్రాంతాల్లో సోమవారం పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కొండ ప్రాంతాలలో ప్రమాదానికి అవకాశం ఉన్న ఇళ్లలో నివసిస్తున్న ప్రజలకు అవగాహన కల్పించి ఇంటి నుంచి తరలించి వారికి సురక్షమైన ఇళ్ళను కేటాయించాలని కబేళాలో జేఎన్ఎన్యూఆర్ఎం ఇళ్లను పరిశీలించి అధికారులను ఆదేశించారు. నేషనల్ అర్బన్ లైవ్లీహుడ్ మిషన్ లో భాగంగా చిట్టినగర్‌లో ఉన్న నైట్ షెల్టర్ హోమ్స్ లో అక్కడ వచ్చే నిరాశ్రయులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని, నగరంలోన నిరాశ్రయులందరికి షెల్టర్ హోమ్స్‌లో వసతి కల్పించాలని అందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ అధికారులను ఆదేశించారు. పంజా సెంటర్ కష్ణవేణి క్లాత్ మార్కెట్ వద్ద జరుగుతున్న డీసెల్టింగ్ పనులను పరిశీలించారు. లేబర్ కాలనీలో జరుగుతున్న కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్లో అన్న క్యాంటీన్ పరిశీలించి, పారిశుద్ధ్య నిర్వాహణకు అధికారులు తీసుకున్న ప్రత్యేక శ్రద్ధను అభినందిస్తూ నగర పరిధిలో గల అన్ని అన్న క్యాంటీన్లలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరిచేందుకు ఇటువంటి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ పనుల్లో పురోగతి వేగవంతం చేసుకునేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పని ఇచ్చిన ప్రతి కాంట్రాక్టర్ పని పూర్తి చేయాలని అధికారులు పర్యవేక్షిస్తుండాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జున్ రావు, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన తదితరులు పాల్గొన్నారు.

ఎటిఎం మోడల్‌తో నిత్యం ఆదాయం

ఉత్పత్తులను పొంది మెరుగైన ఆదాయాన్ని ఆర్జించవచ్చన్నారు. తక్కువ విస్తీర్ణంలో సైతం వివిధ రకాల కూరగాయలు, దుంప, తీగజాతి రకాల పంటలను పండించడం వల్ల ఏడాది పొడవునా ఆదాయం పొందేందుకు అవకాశముంటుందని అన్నారు. పెరటి, మిద్దె తోటలు దిశగా కూడా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, డీపీఎం శంకర నాయక్, రీజనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

9న విజయవాడలో భారీ ర్యాలీ, బహిరంగ సభ

అధికారంలోకి వచ్చిన తర్వాత తన నిజస్వరూపాన్ని బట్టబయలు చేసిందని, స్వదేశీ, విదేశీ బడా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందని, పెట్టుబడిదారుల సేవలో పునీతమైపోయిందని విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కానీ పది గంటల పని విధానాన్ని అమలు చేయటానికి కూటమి ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేయటాన్ని తప్పుబట్టారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కె.దుర్గారావు, ఏఐటియూసి నగర ప్రధాన కార్యదర్శి మూలీ సాంబశివరావు, నగర అధ్యక్షులు ఆంజనేయులు, ఇఫ్టూ నగర కార్యదర్శి మునిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు రవీంద్ర, టీయుసిఐ రాష్ట్ర అధ్యక్షులు మరీదు ప్రసాద్‌బాబు, ఏఐసీసీటియు నగర నాయకులు ఈశ్వర్, ఏఐఎఫ్‌టియు(న్యూ) నగర నాయకులు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

విఎంసి స్థాయి సంఘం సభ్యుల ఎన్నికకు

ముగిసిన నామినేషన్ల గడువు

• ఆరు దాఖలు • నేడు స్క్రూటినీ

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థ స్థాయి సంఘం సభ్యుల ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల దాఖల గడువు ముగిసే సమయానికి ఆరు నామినేషన్లు దాఖలయ్యాయి. వైసిపికి చెందిన ఆరుగురు కార్పొరేటర్లు తమ నామినేషన్ల పత్రాలను ఇప్పటికే ఎన్నికల అధికారి, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (ప్రాజెక్టు) డాక్టర్ డి చంద్రశేఖర్‌కు దాఖలు చేసిన విషయం తెలిసిందే. శీరంశెట్టి పూర్ణచంద్రరావు (55వ వార్డు), షేక్ రహమతున్నీసా (38వ వార్డు), మొహమ్మద్ రెహానా నాహిద్ (19వ వార్డు), పుప్పాల నరసకుమారి (21వ వార్డు), ఉద్దంతి సునీత (1వ వార్డు), అలంపూరు విజయలక్ష్మీ (62వ వార్డు) నామినేషన్లు దాఖలు చేశారు. వీరి నామినేషన్లను ఎన్నికల అధికారి మంగళవారం పరిశీలన చేస్తారు.

ముఖ్య గమనిక

నా క్లయింట్స్ అయిన జి.దుర్గా మల్లేశ్వరి, ఎం. ప్రభాకరరావు మరియు కె. సంధ్య అను వారు నందిగామ మండలం, ఐయితవరం గ్రామంలోని సర్వే నెం. 3-3లో ఒక ఎకరా 45 సెంట్లు మరియు 3-3సి లో ఒక ఎకరం మెట్ట భూమిని గోరింట్ల శ్రీనివాసరావు, తండ్రి పూర్ణచంద్రరావు గారి వద్ద కొనుగోలు చేయుటకు సిద్ధపడి వున్నారు. ఈ రెండు సర్వే నెంబర్లపై ఉన్న భూమిని ఎవరికైనా హక్కులు గానీ, అభ్యంతరాలుగానీ వుంటే మాకు 15 రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు
పఠాన్ కరిముల్లా, అడ్వకేట్, నందిగామ.
సెల్ నెం. 95429 27977

మహారాజశ్రీ ఎ.పి. కో-ఆపరేటివ్ ట్రిబ్యునల్ విజయవాడ వారి ఎదుట
O.P. No. 56/2025
Between:
Peoples MACCS Ltd., Vijayawada
Rep.by its C.E.O. - పిటీషనర్
మరియు
మీర్జా నజాఫ్ ఆలీ మరియు 2 ఇతరులు
- రెస్పాండెంట్స్
ఆర్డర్ V, రూలు 20, సివిల్ ప్రొసీజర్ కోడ్‌ను అనుసరించి జారీ చేసిన నోటీసు
To
R1 మీర్జా నజాఫ్ ఆలీ, S/o. మీర్జా మస్తాన్ ఆలీ, R/o. డోర్.నెం. 4-61, చర్చి దగ్గర, ఇందిరా నగర్-1, యనమలకుదురు, పెనమలూరు మండలం, విజయవాడ-7.
R3 షాహిన్ ఫాతిమా, W/o. మీర్జా నజాఫ్ ఆలీ, R/o. హౌస్.నెం. 3/239, రాజుపేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
పై పిటీషన్‌లో 1,3వ ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము ది. 15-07-2025న ఉదయం 10-30 గం॥లకు మీరు స్వయంగా కానీ లేదా మీ తరపున సరైన వకాలత్ పొందిన న్యాయవాది ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట హాజరై పై పిటీషన్‌లో మీ అభ్యంతరాలను తెలియజేసుకోవలెను లేని ఎడల పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(By order of the Hon'ble AP Co-operative Tribunal, Vijayawada)
ఇట్లు
C.V. సుబ్రహ్మణ్యేశ్వరరావు, న్యాయవాది, గాంధీనగర్, విజయవాడ-3.
సెల్: 93999 75668

మహారాజశ్రీ ఎ.పి. కో-ఆపరేటివ్ ట్రిబ్యునల్ విజయవాడ వారి ఎదుట
O.P. No. 58/2025
Between:
Peoples MACCS Ltd., Vijayawada
Rep.by its C.E.O. - పిటీషనర్
మరియు
పిల్లా బాజీ ప్రసాద్ మరియు 3 ఇతరులు
- రెస్పాండెంట్స్
ఆర్డర్ V, రూలు 20, సివిల్ ప్రొసీజర్ కోడ్‌ను అనుసరించి జారీ చేసిన నోటీసు
To
R1 Pilla బాజీ ప్రసాద్, S/o. సురేష్, R/o. డోర్.నెం. 9-76-121/3, నెహ్రూ బొమ్మ సెంటర్ దగ్గర, కొత్తపేట, విజయవాడ.
R2 Pilla సురేష్, S/o. ప్రసాదరావు, R/o. డో.నెం. 9-76-12, భీమన వారి వీధి, కొత్తపేట, విజయవాడ-01.
R4 దీనంశెట్టి సుధాకర్, S/o. శ్రీనివాసరావు, వయస్సు: 52 సం॥లు R/o. డో.నెం. 4-9, జక్కంపూడి గ్రామం, విజయవాడ రూరల్ ఎన్టీఆర్ జిల్లా.
పై పిటీషన్‌లో 1,2 మరియు 4 వ ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము ది. 15-07-2025న ఉదయం 10-30 గం॥లకు మీరు స్వయంగా కానీ లేదా మీ తరపున సరైన వకాలత్ పొందిన న్యాయవాది ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట హాజరై పై పిటీషన్‌లో మీ అభ్యంతరాలను తెలియజేసుకోవలెను లేని ఎడల పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(By order of the Hon'ble AP Co-operative Tribunal, Vijayawada)
ఇట్లు
C.V. సుబ్రహ్మణ్యేశ్వరరావు, న్యాయవాది, గాంధీనగర్, విజయవాడ-3.
సెల్: 93999 75668

మహారాజశ్రీ ఎ.పి. కో-ఆపరేటివ్ ట్రిబ్యునల్ విజయవాడ వారి ఎదుట
O.P. No. 60/2025
Between:
Peoples MACCS Ltd., Vijayawada
Rep.by its C.E.O. - పిటీషనర్
మరియు
జాల రాజు మరియు 4 ఇతరులు
- రెస్పాండెంట్స్
ఆర్డర్ V, రూలు 20, సివిల్ ప్రొసీజర్ కోడ్‌ను అనుసరించి జారీ చేసిన నోటీసు
To
R1 జల రాజు, S/o. జల గోపాల్ రావు,R/o. డోర్.నెం. 46-4-110, బెత్లేహమ్ నగర్, అంబేద్కర్, విగ్రహం దగ్గర, గుణదల, విజయవాడ-520004.
R3 జల శ్రీ హర్షవర్ధన్, S/o. జల గోపాల్ రావు (లేటు) డోర్.నెం. 46-4-110, బెత్లేహమ్ నగర్, అంబేద్కర్, విగ్రహం దగ్గర, గుణదల, విజయవాడ-520004.
పై పిటీషన్‌లో R1 మరియు R3 ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము ది. 15-07-2025న ఉదయం 10-30 గం॥లకు మీరు స్వయంగా కానీ లేదా మీ తరపున సరైన వకాలత్ పొందిన న్యాయవాది ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట హాజరై పై పిటీషన్‌లో మీ అభ్యంతరాలను తెలియజేసుకోవలెను లేని ఎడల పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.
((By order of the Hon'ble AP Co-operative Tribunal, Vijayawada)
ఇట్లు
C.V. సుబ్రహ్మణ్యేశ్వరరావు, న్యాయవాది, గాంధీనగర్, విజయవాడ-3.
సెల్: 93999 75668

దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని ర్యాలీ

పెనమలూరులో...

ప్రజాశక్తి - గుడివాడ : జూలై 9న యావత్ భారత దేశంలోని కేంద్ర కార్మిక సంఘాలన్నీ సంయుక్తంగా దేశవ్యాప్తంగా ఒకరోజు సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్‌వి నరసింగరావు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సుందరయ్య భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి కార్మిక వ్యతిరేక విధానాలన్నిటికీ నిరసనగా దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం దేశంలోని మోడీ ప్రభుత్వం కనుసన్నల్లో నడుస్తోందని, ఇది కరెక్ట్ కాదని అన్నారు. మోడీ ప్రభుత్వం కార్మికులకు అమలవుతున్న అరకొర సౌకర్యాలనిటిని నిలిపివేస్తూ నాలుగు లేబర్ కోడ్లను తెస్తోందని, వాటి వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారన్నారు. మోడీ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా యజమానులకు అనుకూలంగా కార్పొరేట్లకు అనుకూలంగా అనేక విధానాలను తీసుకువస్తోందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్య క్షులు ఆర్‌సిపి రెడ్డి, నాయకులు రేపానికొండ, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** : దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయా లంటూ సోమవారం చల్లపల్లి ప్రధాన కూడలిలో వామపక్ష, ప్రజాసంఘాల నేతల ఆధ్వర్యంలో ప్రారంభించిన ప్రచార జాతాను సిపిఐ నాయకులు అద్దాడ ప్రసాద్, సిఐటియు నాయకులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యద్దనపూడి మధు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మ(ద్రాపు పోలీనాయుడు, గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వాకా రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల** : కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి మద్రాపు పోలినాయుడు డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఘంటసాల ప్రధాన సెంటర్ లో దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మైక్ ప్రచారం నిర్వహించారు. సీఐటీయూ నాయకులు మహమ్మద్ కరి ముల్లా, గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకా రామచందర్రావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మేడంకి వెంకటేశ్వరరావు, ఘంట సాల మండలం గ్రామ పంచాయతీ నాయకులు మట్ట రామకష్ణ, మధ్యాహ్న భోజన కార్మికురాలు భారతి, శానిటేషన్ కార్మికులు డి.విజయ రాణి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ పెనమలూరు మండలంలోని అన్ని గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పెనమలూరు మండల ఆఫీసు, గంగూరి స్పిన్నింగ్ మిల్లు, ప్రియా పచ్చళ్ళ కంపెనీ, బందర్ రోడ్ లోని బ్యాంకులు, ఆఫీసులు, కానూరు కొత్త ఆటోనగర్ లోని క్లస్టర్లో ఉన్న అన్ని కంపెనీలు తిరిగి సమ్మె కరపత్రాలు పంచి సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ముందుగా పోరంకిలోని సిఐటియు ఆఫీసు వద్ద ఈ బైక్ ర్యాలీని సిఐటియు ఉపాధ్యక్షులు వై నరసింహారావు జెండా ఊపి ప్రారంభిం చారు. ఈ బైక్ ర్యాలీలో సిఐటియు నాయకులు షేక్ ఖాసిం, గోపి మూర్తి, షేక్ బాబు, మున్సిపల్ యూనియన్ నాయకులు రెడ్డి, ఏడుకొండలు, రత్నకరణ, బిల్డింగ్ యూనియన్ నాయకులు రాజు, మైకు వేణు, సత్యనారాయణ పాల్గొన్నారు.**ప్రజాశక్తి-అవనిగడ్డ** :దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మా(ద్రపు పోలి నాయుడు పిలుపునిచ్చారు. సోమవారం అవనిగడ్డ ఎన్జీవో కార్యాలయం వద్ద కార్మిక సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అంగన్వాడి యూనియన్ నాయకురాలు ఏ నాగమణి, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటలక్ష్మి, పంచా యతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వై రమాదేవి, మినీ వ్యాన్ యూనియన్ నాయకులు సుబ్బారెడ్డి, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు ఎండి కరిముల్లా పాల్గొన్నారు

చల్లపల్లిలో...

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి

అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

- రూ. 8 లక్షల విలుగల బంగారం, సెల్‌ఫోన్లు స్వాధీనం

ప్రజాశక్తి-గుడివాడ : అంతర్ జిల్లాల దొంగల ముఠాను అరెస్టు చేసి వారి వద్ద నుండి సుమారు 8లక్షల విలువ చసే బంగారం, ఇతర వస్తువులను అదుపులోకి తీసుకున్నట్లు గుడివాడ డియస్‌పి ధీరజ్‌వినిల్ తెలిపారు. సోమవారం స్థానిక డియస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ అంతర్ జిల్లా దొంగలు జైలులో ముఠాగా ఏర్పడి పలు జిల్లాల్లో చోరీలు చేస్తునట్లు తెలిపారు. పామర్రు మండలం మలయప్పన్ పేటలో చోరీ కేసులో ఐదుగురు అంతర్ రాష్ట్ర దొంగల అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కేస్‌లో గుడివాడ సిసిఎస్ ఎస్ఐ స్వామిదాసు చిన్న అదారంతో కేసును చేధించారన్నారు. ఈ కేసులో అబ్దుల్ షబ్బీర్, ఎస్‌కె మున్న(సిరి) కొటారి శ్రీనివాస్, తిరుమలశెట్టి ధనుష్, ప్రతిపాటి సంజయ్‌లపై జిల్లాలో పలు కేసులు ఉన్నట్లు తెలిపారు. ఈ కేసులో పనితీరు కనబరిచిన పోలీసులకు డియస్‌పి రివార్డులు అందజేశారు. ఈ సమావేశంలో సిసిఎస్ సిఐ రమణమ్మ, పామర్రు సిఐ సుభాకర్, ఎస్ఐ రాజేంద్రప్రసాద్, సిసిఎస్ ఎస్ఐ స్వామిదాసు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారుల దాడులు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం నగర పరిధిలో విద్యుత్ వినియోగదారుల గృహాలు, వాణిజ్య సముదాయాలపై విద్యుత్ శాఖ విజిలెన్సు అధికారులు సోమవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్. వాసు, మచిలీపట్నం ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి గోవిందరావు ఆధ్వర్యంలో అధికారులు 34 బందాలుగా ఏర్పడి 2559 గృహ సర్వీసులు, 455 వాణిజ్య సముదాయాలు తనిఖీ చేశారు. వాటిలో 230 సర్వీసులకు అదనపు లోడు వాడుతున్నం దునా రూ.7,88,600 జరిమానా విధించారు. విద్యుత్ చౌర్యం చేయడం నేరమని, విద్యుత్ చౌర్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగినట్లయితే 9440812091, 944081 2362, 9440812363 సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ తనిఖీలలో మచిలీపట్నం టౌన్ డిఈఈ ఎం .శ్రీనివాసులు, మచిలీపట్నం డి -3 ఏ.ఈ. ఏ. రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తులపై ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి-పామర్రు : జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు ఆదేశాల మేరకు పామర్రు ఎస్ఐ.రాజేంద్ర ప్రసాద్ తన సిబ్బందితో కలిసి పామర్రు పోలీస్ స్టేషన్ పరిధిలోని పాఠశాలలు, కళాశాలల సమీపాల్లో ఉన్న పొగాకు ఉత్పత్తులు విక్రయించే దుకాణాలపై సోమవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, 2003 పొగాకు నియంత్రణ చట్టం (కాట్పా) నిబంధనల మేరకు నిబంధనలు ఉల్లంఘిస్తున్న వ్యాపారులకు జరిమానాలు విధించారు. విద్యా సంస్థల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు అమ్మకానికి అనుమతి లేదు అనే బోర్డులు ఏర్పాటు చేయాలని వ్యాపారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు చేయూత

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం వెలివోలులో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన మహిళకు పోస్టల్ సిబ్బంది అండగా నిలిచారు. కొడాలి సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలో పని చేస్తున్న బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు కలసి రూ.13వేలు విలువచేసే డబుల్ కాట్ మంచంను అందించగా పిఏ శివప్రసాద్ బాధితురాలు కొడాలి ఝాన్సీకి సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు తులసి, నాగరాజు, భవాని, వెంకటలక్ష్మి, కొడాలి భాగ్యశ్రీ, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు వేకనూరు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా బొడ్డపాడు పాఠశాల

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : బొడ్డపాడు గ్రామ మండల పరిషత్ ఉన్నత పాఠశాలను మోడల్ ప్రైమరీ పాఠశాలగా, జిల్లా పరిషత్ హైస్కూల్‌గా అప్ గ్రేడ్ చేసినట్లు సర్పంచ్ మూడే శివశంకర్ తెలిపారు. దీనివలన బొడ్డపాడు, చినపులిపాక గ్రామాల విద్యార్థినీ, విద్యార్థులకు, ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్ చేయటానికి సహకరించిన పామర్రు శాసనసభ్యులు కుమార్ రాజా , విద్యాశాఖ మంత్రివ నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేసి సర్పంచ్ మూడే శివశంకర్ ను గ్రామస్తులు ఉపాధ్యాయులు సత్కరించారు.

గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఈనెల 10వ తేదీన జిల్లాలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డికే బాలాజీ అధికారులను ఆదేశించారు. వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం 6 వ స్నాతకోత్సవం ఈనెల 10వ తేదీన ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని స్వర్ణ భారత్ ట్రస్టులో జరగనున్న నేపథ్యంలో సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ డికె బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి స్వర్ణ భారత్ ట్రస్టు ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ విజయవాడ నుంచి స్వర్ణ భారత్ ట్రస్ట్ కు వచ్చే మార్గంలో రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో విశ్వవిద్యాలయం డీన్ ప్రసన్నకుమార్, అసోసియేటెడ్ డీన్ దొరాజీరావు, గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం, మెప్మా పీడీ సాయిబాబు, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, డిపిఓ జే అరుణ, ఉద్యాన అధికారి జే.జ్యోతి, డీఎంహెచ్ఓ డాక్టర్ శర్మిష్ఠ ,సి పి డి సి ఎల్ ఎస్ ఇ సత్యానందం, పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్‌పి, జెసి తదితరులు

పశుగ్రాస వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : పాడి పశువులకు పచ్చ మేత వేయడం వల్ల అధిక పాల ఉత్పత్తులు సాధించవచ్చునని మచిలీపట్నం పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎస్ నాగభూషణం తెలిపారు. పశుగ్రాస వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం అవనిగడ్డలోని ఏరియా వెటర్నరీ హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటుచేసిన పశుగ్రాస వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం పాడి రైతులతో సమావేశం నిర్వహించారు. తప్పనిసరిగా పాడి రైతులు పచ్చ గడ్డి సాగు చేసుకోవాలని సూచించారు. పాల ఉత్పత్తిలో అధిక దిగుబడును సాధించడానికి పప్పు జాతి ధాన్యం, జాతి గడ్డి జాతి పశు గ్రాసాలను పాడి రైతులు పశువులకు అందించాలని తెలిపారు. అలసంద. పిల్లి పెసర. లూసర్న్ వంటి పప్పు జాతి గడ్డిలో మాంసకత్తులు అధికంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ వెటర్నరీ హాస్పటల్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి సాంబశివరావు, గ్రామ సర్పంచ్ జి ఉమాదేవి, రైతులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు : డిఎస్‌పి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో పిడిఎస్ బియ్యం, ఇసుక, మద్యం జూదం లాంటి అక్రమ చర్య లకు పాల్పడితే సహించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని అవనిగడ్డ డిఎస్పి తాళ్లూరి విద్యా శ్రీ హెచ్చరించారు. సోమవారం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. సబ్ డివిజన్ పరిధిలో అక్రమాల నిరోధానికి ప్రత్యేక బృందంతో తాము చర్యలు తీసుకుంటుంటే కొందరు ఈ చర్యలను అడ్డుకుంటూ ఫోన్లు చేస్తున్నారని తెలిపారు. తమపై ఇలాంటి విషయాల్లో ఒత్తిడి తెస్తే రౌడీషీట్ ఓపెన్ చేసి బైండోవర్ చేస్తామని హెచ్చరించారు. చల్లపల్లిలో సింగిల్ నెంబర్ జూదం పూర్తిగా అడ్డుకుంటున్నామన్నారు. నేరాలు అరికట్టడంలో సమాజానికి మేలు చేయడంలో పోలీసులకు సహాయ సహకారాలు అందించాలన్నారు.

పొట్టిశ్రీరాములు కళాశాలకు ఐఎస్‌ఓ గుర్తింపు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : నగరంలోని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ (ఐఎస్‌ఓ) 21001- 2018 (ఈవోఎంఎస్) గుర్తింపు లభించినట్లు ఆ కళాశాల కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్ తెలిపారు. సోమవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధి హరగోపాల్ చేతుల మీదుగా గుర్తింపు పత్రాన్ని పొందినట్లు పేర్కొన్నారు. కళాశాలకు అంతర్జాతీయ ప్రమాణాల గుర్తింపు లభించటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఐఎస్‌ఓ ప్రతినిధి హరగోపాల్ మాట్లాడుతూ అత్యాధునిక ప్రయోగశాలలు, సాంకేతిక విద్యాబోధన, ఉపాధి అవకాశాల కల్పన, పచ్చదనం, పరిశుభ్రత అంశాలను పరిశీలించి గుర్తింపు ఇవ్వటం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శరవణకుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ పతంజలి శాస్త్రి, ఐక్యూ ఎసి కన్వీనర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొద్దిపాటి వర్షానికే రోడ్డుపైకి మురుగు

ప్రజాశక్తి - జి.కొండూరు : జి.కొండూరు మండలం ప్రధాన కేంద్రంలో ఉన్న స్థానిక యాదవుల బజార్‌లో కొద్దిపాటి వర్షానికే డ్రైనేజీ రోడ్డుపైకి ప్రవహి స్తుంది. మురుగు నీటితో పాటు చెత్తా చెదారం రోడ్డుపై చేరి అశు భ్రతపరమైన వాతావరణం నెలకొంది. ఇది సీజనల్ వ్యాధుల కాలం కావడంతో

స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రులు దోమలు కూడా అధికంగా ఉన్నాయంటున్నారు. మండల కేంద్రంలోని పరిస్థితి ఎలా ఉంటే ఒక గ్రామీణ ప్రాంతాల్లో ఎలా ఉంటుందో అని పలువురు విమర్శిస్తున్నారు. వెంటనే ఉన్నతాధికారులు కలుగజేసుకుని డ్రైనేజీ పూడిక తీయడంతో పాటు బ్లీచింగ్, దోమల మందు పిచికారీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఓటర్లజాబితా రూపకల్పనకు బూత్ స్థాయి అధికారులే కీలకం : ఇఆర్‌ఓ

ప్రజాశక్తి - విజయవాడ : దోషరహిత ఓటర్ల జాబితా రూపొందించడంలో బూత్ స్థాయి అధికారులదే కీలక పాత్ర అని పశ్చిమ నియోజక వర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఇఆర్‌ఓ) ఎ.రవీంద్ర రావు అన్నారు. ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా, చీఫ్ ఎలక్టోరల్ అధికారి, ఆదేశాల మేరకు సోమవారం 79-విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించిన బూత్ లెవెల్ అధికారులకు నగరంలోని పొట్టి శ్రీరాములు చలవాది ఇంజనీరింగ్ కాలేజీలో ఈనెల 11వ తేదీ వరకు నిర్వహించే శిక్షణా తరగతులను రవీంద్రరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతను ఓటర్లుగా నమోదు చేయాలని, ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులకు ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటించాలన్నారు. జాబితాలో మృతులు, వలసదారులు ఓట్ల తొలగింపుకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఒకటికి రెండుసార్లు పూర్తిస్థాయి విచారణ అనంతరమే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. జాబితా రూపొందించడంలో ఎన్నికల నియమావళి పాటించవలసి ఉంటుందన్నారు. రోజుకు 50 మంది బూత్ లెవెల్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు రవీంద్రరావు తెలిపారు ఎలక్షన్ డిటి షేక్. ఇస్మాయిల్, బిఎల్‌ఒలు హాజరయ్యారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని మూలపాడులో పేకాట శిబిరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు సోమవారం రాత్రి దాడి చేశారు. పేకాడుతున్నట్లు పక్కా సమాచారంతో దాడి చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు తొమ్మిది మందిని అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారి నుంచి రూ.11,430 నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అర్హులకు పెన్షన్లు ఇవ్వాలని సిపిఎం వినతి

ప్రజాశక్తి - విజయవాడ : సంక్షేమ పెన్షన్లు చెల్లించకుండా టిడిపి కూటమి ప్రభుత్వం సదరు లబ్ధిదారులను మోసం చేసిందని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు అన్నారు. ఈ మేరకు పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అర్హతలు కల్గిన లబ్ధిదారులతో నగర కమిషనర్ ధ్యానచంద్రకు సత్యబాబు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వానికి ప్రచారానికి ఇచ్చిన ప్రాధాన్యత సంక్షేమ పథకాల అమలుకు ఇవ్వడం లేదని, కొత్త పెన్షన్లు మంజూరు చేయకుండా పేదలను మోసం చేసిందని అన్నారు. పెన్షన్ దరఖాస్తుల ఆన్లైన్ పోర్టల్ ఏడాది అవుతున్న ప్రారంభించకుండా కూటమి ప్రభుత్వం మోసగిస్తుందన్నారు.

వియంసి కమిషనర్ ధ్యానచంద్‌కు వినతిపత్రం అందజేస్తున్న సత్యబాబు

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెల దరఖాస్తు చేసిన అర్హులైన వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. సదరం మెడికల్ సర్టిఫికెట్లు ధ్రువీకరణ క్యాంపులు రెగ్యులర్‌గా నిర్వహించాలన్నారు. రీ మెడికల్ పరీక్షల పేరుతో పేదల పెన్షన్ల తొలగింపును ఆపాలని కోరారు. 2023 డిసెంబర్ 1 నుండి 2024 అక్టోబర్ 31వ తేదీ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ తీసుకుంటూ మరణించిన పెన్షన్ లబ్ధిదారుని భార్యకు స్పౌజ్ కేసు కింద పెన్షన్ మంజూరు చేసి ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడిన జూన్ 12వ తేదీ పెన్షన్ చెల్లిస్తామని చెప్పిన వాగ్దానం నేటికీ అమలు జరగలేదని వారు పేర్కొన్నారు. నగరంలో పదివేల మంది వృద్ధులు, వితంతు, వికలాంగ, ఒంటరి మహిళలు, వివిధ వృత్తుల లబ్ధిదారులు పెన్షన్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

ముక్తేశ్వరరావు కుటుంబాన్ని ఆదుకుంటాం : గద్దె

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అనారోగ్యంతో మృతిచెందిన సగ్గుర్తి ముక్తేశ్వరరావు కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని విజయవాడ తూర్పు ఎంఎల్ఎ గద్దె రామమోహనరావు అన్నారు. పటమట కౌండిన్య నగర్‌కు చెందిన సగ్గుర్తి ముక్తేశ్వరరావు అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. ముక్తేశ్వరరావు టిడిపి బూత్ లీడర్‌గా కూడా గతంలో పనిచేశారు. ముక్తేశ్వరరావు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పి4లో భాగంగా బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ముక్తేశ్వరరావు సతీమణి కీర్తికి ప్రభుత్వ పథకాలు వచ్చేలా కృషి చేస్తానని వివరించారు. కుమార్తె సగ్గుర్తి సాత్విక చదువుకు పూర్తిస్థాయిలో ఆర్థిక సహాయం చేస్తానని గద్దె రామమోహనరావు హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి డివిజన్

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎంఎల్ఎ గద్దె, తదితరులు

ఇన్చార్జ్ గరికిపాటి భద్రి, బీ సి నాయకుడు ఆర్ .ఎల్లబాబు, టిడిపి 13 వ డివిజన్ ప్రెసిడెంట్ గద్దె ప్రసాద్, శాలివాహన కుమ్మరి కార్పొరేషన్ చైర్మన్ పేరిపి ఈశ్వర్ , అర్టీసీ యూనియన్ లీడర్ సగ్గుర్తి ప్రభాకర రావు, టిడిపి , జనసేన నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి శాకంబరీ ఉత్సవాలు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో నేటి నుంచి శాకాంబరి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో మూడు రోజులపాటు జరిగే ఉత్సవాల సందర్భంగా ఈ నెల 10వ తేది వరకు అంతరాలయ దర్శనంతో పాటు, విఐపి దర్శనాలను నిలిపేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి వి.కె.శీనా నాయక్ తెలిపారు. ఉభయగోదావరి జిల్లాలతో పాటు ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల రైతులు, వ్యాపారులు అమ్మవారి అలం కరణకు 150 టన్నుల కూరగాయలు, 50 టన్నుల పండ్లు స్వచ్ఛందంగా అందజేశారు.

ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు లయన్స్ క్లబ్, సమత లెజెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో తిరువూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సోమవారం విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన సదస్సు జరిగింది. డాక్టర్ చెన్నారెడ్డి ఆరోగ్యం పట్ల తీసు కోవాల్సిన జాగ్రత్తలు, ఆహారం, వ్యాయామం వంటి విషయాలను వెల్లడించారు. మంగళవారం, బుధవారం విద్యార్థులకు బ్లడ్ గ్రూపింగ్, దంతవైద్య, నేత్ర పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్ళజోళ్ళు ఉచితంగా అందజేస్తామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.వెం కటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కొమ్మినేని రాజేష్ ఖన్నా, దూప కుంట్ల జ్వాల నరసింహారావు, కళాశాల ప్రిన్సిపాల్ జి.వి.లక్ష్మి నరసింహారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సమ్మె జయప్రదం చేయాలని బైక్‌ర్యాలీలు

ఆటో నగర్ నుంచి బైక్ ర్యాలీ చేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో, పెద్ద ఎత్తున కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని, విజయవాడ ఆటోనగర్ కాటా సెంటర్ నుంచి బందర్ రోడ్డు ఎన్టీఆర్ సర్కిల్ వరకు సిఐటియు విజయవాడ తూర్పు సిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగాల కార్మిక నాయకులు కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిటీ అధ్యక్షులు విబి రాజు మాట్లాడారు. బైక్ ర్యాలీ అనంతరం ఎన్.నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పుప్పాల కృష్ణ, హాకర్స్ నాయకులు వి.గురుమూర్తి, డి.రవీంద్ర, తమ్మిశెట్టి చంద్రశేఖర్, భవన నిర్మాణ నాయకులు పరసా కిరణ్ కుమార్, ముఠా నాయకులు ఈశ్వర్, ఈశ్వర్ రెడ్డి, నోహిత్ కృష్ణ, విజయబాబు పాల్గొన్నారు. **విస్సన్నపేట :** విస్సన్నపేటలో సిఐటియు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విస్సన్నపేట స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు, సెక్రటరీ షేక్ బాషా తాపీ వర్కర్ యూనియన్ మండల ప్రెసిడెంట్ అప్పారావు, గౌరవ అధ్యక్షులు గంజనబోయిన రాము, పాల్గొన్నారు. **వీరులపాడు :** 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో, పెద్ద ఎత్తున కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కళ్యాణ్ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం వివిధ గ్రామాల్లో జూలై 9న జరిగే సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరులపాడు సిఐటియు మండల కార్యదర్శి ఎస్‌కె లాల్ అహ్మద్ గౌస్, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు జి.తిరుమలేశ్వరి సాయమ్మ అంగన్వాడి సెక్టార్ యూనియన్ నాయకులు అంగన్వాడీ యూనియన్ నాయకులు పుల్లమ్మ పాల్గొన్నారు. **మైలవరం :** సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం సాయంత్రం మైలవరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ అన్ని వర్గాల కార్మికులందరూ ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘ మండల అధ్యక్షులు ఎం శ్రీనివాసరావు, కార్యదర్శి సురేష్, రైతుసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటరెడ్డి, సుబ్బారావు, భవన నిర్మాణ ముఠాకార్మికులు పాల్గొన్నారు. **తిరువూరు :** కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు కోసం చేస్తున్న సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ .సిహెచ్. శ్రీని వాస్ డిమాండ్ చేశారు. సిపిఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం తిరువూరులో సమ్మె జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ జరిగింది. బైకు ర్యాలీ ఫ్యాక్టరీ సెంటర్ నుండి చీరాల సెంటర్ మీదుగా నగర పంచాయతీ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్, సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు ఎస్‌వి భద్రం, ఆకుల రవి, పంతంగి శ్రీనివాసరావు, చింతయ్య మరకాల ప్రకాశరావు, ముఠా వర్కర్స్ నాయకులు ఎం.బాబు, ఎం.ఇజ్రాయిల్, ఆకుల రామారావు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.నాగరాజు, మోదుగు సురేష్, నాయకులు, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ నాయకులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** కొండపల్లి పారిశ్రామిక వాడలో ఆయిల్ గ్యాస్ కంపెనీ యూనియన్ సమావేశం నిర్వహించారు. సమ్మెను

మైలవరంలో బైక్ ర్యాలీ చేస్తున్న దృశ్యం

తిరువూరులో...

విస్సన్నపేటలో బైక్ ర్యాలీ...

జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి మహేష్, హెచ్‌పిసిఎల్ టెర్మినల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు బి.శేఖర్, పి.రాజశేఖర్ బాబు, ఉపాధ్యక్షులు జయరాజు, పిచ్చయ్య, చెన్నారావు, హెచ్‌పిసిఎల్ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు ప్రెసిడెంట్ సెక్రటరీ ఎస్.సుందరరావు, పి.శేషగిరిరావు మహిళ కార్మికులు రేణుక మహాలక్ష్మి పాల్గొన్నారు.

'మీకోసం'లో అర్జీల వెల్లువ

అర్జి అందించేందుకు వచ్చిన ఎలుకపాడు గ్రామస్తులు

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం కలక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చి అధికారులకు అర్జీలను అందించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమంలో ప్రజల నుండి జిల్లా రెవెన్యూ అధికారి కే.చంద్రశేఖరరావు, అసిస్టెంట్ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్,అదనపు ఎస్పీ సత్యనారాయణ, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, ఆర్టిఓ కే. స్వాతి,లు అర్జీలు స్వీకరించారు.

పట్టదార్ పాసు పుస్తకాలు మంజూరు చేయాలి ఎలుకపాడు గ్రామ ప్రజలు

గతంలో ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూములను ఆన్ లైన్ చేసి పట్టదార్ పాసు పుస్తకాలు ఇప్పించాలని ఉంగుటూరు మండలం ఎలుక పాడు గ్రామ ప్రజలు అర్జీ సమర్పించారు. 1979,80 సంవత్సరంలో సుమారు 80 మందికి, 10 నుండి 30 సెంట్ల చొప్పున భూమి పంచారాని వీరిలో కొంతమందికి డి ఫాం పట్టాలు,మరి కొందరికి పట్టదార్ పాసు పుస్తకాలు ఇచ్చారని గుర్తు చేశారు. కాబట్టి మీగిలిన వారికి పట్టదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో అజ్మీరా వెంకటేశ్వరావు,గ్రామస్తులు ఉన్నారు.

3 సంవత్సరాలలు కాలపరిమితి సర్కులర్‌ని రద్దుచేయాలి కృష్ణాజిల్లా వి.ఓ.ఎ.ల ఉద్యోగుల కమిటీ

ఎపి వెలుగు వి.ఓ.ఎ. (యానిమేటర్స్) ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం, ఆధ్వర్యంలో అర్జీ అందించారు. విఓఎలకు ఉద్యోగ భద్రత కల్పించాలి హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని, విఓఎలకు నేరుగా విఓఎ ల ఖాతాకు వేతనాలు జమచేయాలని, కనీస వేతనం రూ.15,వేలు చెల్లించాలని మరియు రూ.5,లక్షల భీమా సౌకర్యం కల్పించాలన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సంఘ నాయకులు టి. సాయి కుమారి,సరళ,పలువురు వి ఓ ఏ లు ఉన్నారు.

వ్యవసాయ సహాయకులకు తిరిగి పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించాలి వ్యవసాయ సహాయకులు

ఉమ్మడి కృష్ణా జిల్లాలో వ్యవసాయ సహాయకులుగా పనిచేయుచున్న తమకి ఇటీవల నిర్వహించిన బదిలీల్లో అన్యాయం జరిగిందని పలువురు వ్యవసాయ సహాయకులు కలక్టర్ ను ఆశ్రయించారు. తమకి ఇచ్చిన బదిలి ఆర్డర్‌లలో మేము సూచించిన ప్రాంతాలు కాకుండా వేరే ప్రాంతాల్లో పోస్టింగ్ కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల చాలా మంది ఉద్యోగులు సుమారు వంద నుండి నూట యాభై కిలోమీటర్ల పరిధిలో ఉద్యోగం చేయవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయియన్నారు.

మునిసిపల్ కాంట్రాక్టు కార్మికులకు రీటైర్మెంటు వయో పరిమితి పెంచాలని వినతి

మునిసిపల్ కాంట్రాక్టు కార్మికులకు రీటైర్మెంటు పరిమితి 62 సంవత్సలుగా పెంచాలని,. రిటైర్మెంటు అనంతరం వారి స్థానంలో తిరిగి వారి కుటుంబ సభ్యులకు పనులు కల్పించాలని ఎ.పి. మునిసిపల్ వర్కర్సు యూనియన్ మచిలీపట్నం బ్రాంచి నాయకులు అర్జీ అందించారు. మునిసిపల్ పర్మినెంట్ కార్మికుల పెండింగ్లో ఉన్న ఆరు డిఏలు విడుదల చేయాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సంఘ నాయకులు తాటిపర్తి రామకష్ణ,యర్రంశెట్టి ఈశ్వరరావు, ఎం.రామారావు,నాగరాజు పలువురు మున్సిపల్ కార్మికులు ఉన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న మంత్రి గొట్టిపాటి, ఎంఎల్ఎ యార్లగడ్డ

సిఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోండి : మంత్రి గొట్టిపాటి

ప్రజాశక్తి-గన్నవరం : ముఖ్యమంత్రి సహాయనిధిని పేద రోగులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచించారు. గన్నవరం నియోజకవర్గం లోని 33 మంది రోగులకు రూ.23.92 లక్షల సీఎం సహాయనిధి నుండి మంజూరైన ఎల్ఓసిలు, చెక్కులను సోమవారం ఉదయం ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తో కలిసి రోగుల కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన గొట్టిపాటి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి సహాయ నిధికి పెద్ద మొత్తంలో నిధులు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే వెంకట్రావు చొరవతో రాష్ట్రవ్యాప్తంగా సీఎం సహాయ నిధి చెక్కుల్లో ఎక్కువ మొత్తంలో గన్నవరం నియోజకవర్గానికి వస్తున్నట్లు తెలిపారు. గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, విజయవాడ రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, ఉంగుటూరు మండల అధ్యక్షుడు కొలుసు రవీంద్ర, బాపులపాడు అధ్యక్షులు దయాల రాజేశ్వరావు పాల్గొన్నారు.

యుఎఫ్ఆర్‌టిఐ కృష్ణాజిల్లా కన్వీనర్‌గా దుర్గాప్రసాద్

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ కష్ణాజిల్లా కన్వీనర్ గా మండలంలోని పెనమ కూరు గ్రామానికి చెందిన బి.దుర్గాప్రసాద్ ను ఎన్నుకున్నట్లు యు.ఎఫ్.ఆర్టీఐ రాష్ట్ర కో కన్వీనర్ జంపాన శ్రీనివాస గౌడ్ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని అందజేశారు.

స్కేటింగ్ రోల్‌బాల్ ఇంటర్నేషనల్ క్రీడాకారుడికి స్వాగతం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్కేటింగ్ రోల్‌బాల్ క్రీడాకారుడు మోటపర్తి శ్రీశాంత్‌కు గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడు శివారు కొండిపాలెంవాసులు ఘన స్వాగతం పలికారు. కెన్యాలో జరిగిన పోటీల్లో విజేతగా భారత జట్టు విజయం సాధించటంలో కీలక పాత్ర పోషించిన శ్రీశాంత్‌ను గ్రామంలో ఘనంగా సన్మానించారు. తల్లిదండ్రులతో కలిసి శ్రీశాంత్ స్వగ్రామానికి ఊరేగింపుగా వచ్చారు. కెన్యా దేశంలో జరిగిన స్కేటింగ్ రోల్‌బాల్ పోటీల్లో మోటపర్తి శ్రీశాంత్ భారతదేశం తరపున తలపడి భారత్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి దేశ ప్రజల మన్ననలు అందుకున్నారు. శ్రీశాంత్ తాత రేణుకరాజుది గ్రామంలో సాధారణ రైతు కుటుంబం. ఆయన కుమారుడు మోటపర్తి రాంబాబు సీఆర్పీఎఫ్‌లో చేరి చత్తీస్‌గఢ్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. రాంబాబు కుటుంబం చాంద్రాయణగుట్ట సీఆర్పీఎఫ్ క్యాంప్‌లో ఉంటుంది. రాంబాబు, చైతన్య దంపతుల కుమారుడే శ్రీశాంత్. శివరాంపల్లి నేషనల్ పోలీస్ అకాడమీ కాలేజీలో ఇంటర్ చదువుకుంటున్నాడు. శ్రీశాంత్‌ను సన్మానించిన వారిలో గ్రామ ప్రముఖులు కేశన మహేష్, మన్నెం వీరయ్య, పామర్తి శ్రీను తదితరులు ఉన్నారు.

బుడమేరుకు పడిన గండ్లు

బుడమేరు గండ్లు పూడ్చాలి : సిపిఎం

ప్రజాశక్తి-ఉంగుటూరు : గత ఏడాది వరదలకు బుడమేరు గట్టుకు పడిన గండ్లు పూడ్చి రైతాంగాన్ని మరో విపత్తు నుండి కాపాడాలని సిపిఎం మండల కమిటీ ప్రభుత్వాన్ని,డిమాండ్ చేసింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టీవీ లక్ష్మణస్వామి, సిపిఎం మండల కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు, పార్టీ మండల కమిటీ సభ్యులు మాగంటి సాంబశివరావు, టి. రామ్మోహన్రావు, సలీం, పి రాజారావు,పి శ్రీను, పి మహేష్,టి వెంకటరమణలతో కలిసి స్థానిక మానికొండ సూర్యావతి శ్రామిక భవన్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత ఏడాది సెప్టెంబర్ అక్టోబర్ నెలలో కురిసిన అధిక వర్షాలకు భారీ స్థాయిలో వరదలు వచ్చి బుడమేరు పరివాహక ప్రాంతాలైన తరిగొప్పల, వేంపాడు, వెల్దిపాడు, చాగంటిపాడు, ఎలుకపాడు, లంకపల్లి, ఓంద్రంపాడు, ఉంగుటూరు, ఆమదాలపల్లి, కొయ్యగోరపాడు, ముక్కపాడు గ్రామాలలో పంట పొలాలు ఇల్లు నీట మునిగినట్లు తెలిపారు. గత ఏడాది వచ్చిన వరదలకు బుడమేరు గట్టుకు అక్కడక్కడ గండ్లు పడి వరద నీరు ఏనాడు నేటమునగని పంట పొలాలు ఇళ్లను కూడా నిండా ముంచిందన్నారు. దీంతో రైతులు తమ పంటలను పూర్తిగా కోల్పోవాల్సి వచ్చిందని, సామాన్య ప్రజలు ఇల్లు నీట మునిగి రోజుల తరబడి పునరావాస కేంద్రాల్లో నివాసం ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి బుడమేరు గట్టుకు పడిన గండ్లు పూడ్చి రైతన్న ఆదుకోవాలని, లేదంటే భవిష్యత్తులో రైతులతో కలిసి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

పేదరిక నిర్మూలనలో భాగస్వామ్యం కావాలి : కలెక్టర్

ప్రజాశక్తి-ఉయ్యూరు : సమాజంలోని పేదరిక నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉయ్యూరు శ్రీ విశ్వశాంతి విద్యాసంస్థల యాజమాన్యాన్ని కోరారు. సోమవారం ఉదయం ఆయన జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి ఉయ్యూరు మండలంలోని శ్రీ విశ్వశాంతి విద్యాసంస్థలను సందర్శించారు. సంస్థ చైర్మన్ మాదల సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సూర్యశేఖర్ తదితరులతో చైర్మన్ చాంబర్లో సమావేశమై రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 కార్యక్రమ ఉద్దేశాన్ని వివరించారు.పి-4 ఒక వినూత్నమైన కార్యక్రమం అని పేర్కొంటూ, జీవితంలో ఉన్నతంగా స్థిరపడిన ధనికులను గుర్తించి, వారిని బంగారు కుటుంబాలతో ఆన్లైన్లో అనుసంధానం చేసి, పేదలను దత్తత తీసుకొని వారి ఆర్థిక అభివద్ధికి కషి చేయడం ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యం అన్నారు. బంగారు కుటుంబాలుగా గుర్తించిన వారిలో అవసరం ఉన్నవారికి ఆర్థిక సహాయం చేయడం, వస్తు సేవల రూపంలో చేయూత అందించడం, పిల్లల చదువుకు ఖర్చును భరించడం, ఇళ్ళ నిర్మాణాలకు సహకారం అందించడం, ఉపాధి కల్పించడం తదితర సేవలను మార్గదర్శకుల ద్వారా అందించి పేదల స్థితిగతులను మార్చాలన్నదే ముఖ్య ఉద్దేశం అన్నారు. ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తూ సామాజిక స్పహ కలిగిన శ్రీ విశ్వశాంతి విద్యాసంస్థలు ఈ కార్యక్రమంలో మరింత భాగస్వామ్యం కావాలని, పేదరిక నిర్మూలనకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో కె ఆర్ ఆర్ సి ఎస్డీసి కలెక్టర్ శ్రీదేవి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, మార్క్ ఫెడ్ డిఎం మురళీ కిషోర్, మండల ప్రత్యేక అధికారి జె జ్యోతి, శ్రీ విశ్వశాంతి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాదల సుష్మ, ప్రిన్సిపల్ పద్మజావాణి, వైస్ ప్రిన్సిపల్ రుద్ర కుమారి, సిపిఓ ఎస్ భీమరాజు, డిఎల్డీఓ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

కరపత్రాలు అందిస్తున్న దృశ్యం

ఏడాది పాలనపై కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి సంవత్సరంలోనే 50 శాతం హామీలను అమలు చేసిందని గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవికుమార్ అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన గుడ్లవల్లేరు 183, 184 బూతులలో సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాల అమలు పై ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ శాయన పుష్పవతి, మాజీ సర్పంచులు పళ్లెం నరసింహారావు, శాయన ప్రసాద్, టిడిపి నాయకులు వల్లభనేని రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గన్నవరంలో సిపిఐ జిల్లా మహాసభ

ప్రజాశక్తి-గన్నవరం : భారత కమ్యూనిస్టు పార్టీ కృష్ణాజిల్లా సమితి 26వ మహాసభలు గన్నవరంలో జరుగుతున్న సందర్భంగా జులై 8వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు మూడు బొమ్మలు సెంటర్లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కృష్ణాజిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం గన్నవరం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుండి పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొంటారని తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు రాయ నగర్ కల్యాణ మంటపం నుండి ప్రదర్శన ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ సభలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి కే.రామ కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే వి వీ ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొంటారన్నారు.

కుక్కకాటు బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో కలకలం రేపిన వీధికుక్కల దాడిలో గాయపడిన పలువురు బాధితులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సోమవారం పరామర్శించారు. గాయాలపాలైన మహిళలు, వృద్ధులను వ్యక్తిగతంగా పలకరించి ధైర్యం చెప్పారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్య సిబ్బందితో చర్చించి, అత్యవసర చికిత్స అందించేందుకు ప్రత్యేక హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ వీధికుక్కల సమస్యను సీరియస్‌గా తీసుకుని మున్సిపల్ అధికారులు వెంటనే సమగ్ర చర్యలు చేపడతామని అన్నారు. మున్సిపల్ అధికారులు, స్థానిక వాలంటీర్లతో సమావేశం ఏర్పాటు చేసి, వీధికుక్కల నియంత్రణ కోసం ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించనున్నట్టు చెప్పారు. ఎంఎల్‌ఎ వెంట మున్సిపల్ కమిషనర్ డి.తులసి వెంకటకృష్ణ రావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

బోరు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పశ్చిమ ఇబ్రహీంపట్నం 21 వార్డులో షాదీఖానా వద్ద బోర్ నిర్మాణానికి టిడిపి నాయకులు జల్లి కాంతారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపల్లి మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయని, స్థానిక ముస్లిం సోదరుల విన్నపం వరకు మున్సిపాలిటీ నిధులతో బోర్ నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ ఇబ్రహీంపట్నం మస్జిద్ కమిటీ సభ్యులు, టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఖరీఫ్‌లో జాగ్రత్తలు, యాజమాన్య పద్ధతులపై శిక్షణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గరికపాడు డాక్టర్ కెఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రంలో హరిజన ఉప ప్రణాళికల్లో భాగంగా ఖరీఫ్ పంటల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు, యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ కె.అచ్యుతరాజు, కె.వి.కె.శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.అచ్యుత రాజు ముందుగా కృషి విజ్ఞాన కేంద్రం విధులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సేద్య విభాగపు శాస్త్రవేత్త డాక్టర్. పి.ఎస్ శివ ప్రసాద్ వరిలో కలుపు, ఎరువుల యాజమాన్యం, సేంద్రియ వ్యవసాయం, పచ్చిరొట్టల పంటలు, ప్రాముఖ్యత, మట్టి పరీక్ష ఆధారిత ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ ఆర్.ప్రభావతి విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, పోషకాహారం తదితర అంశాలపై రైతులకు వివరించారు. ఉద్యాన పంటల్లో ఖరీఫ్ కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు.

తాగునీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విజయవాడ పశ్చిమంలోని రామరాజ్యనగర్ కొండ బడి ఎదురు కొండప్రాంత వాసులు ఏడు రోజులుగా మంచినీటి సరఫరా అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం ఫ్లోర్ లీడర్ బి.సత్యబాబు పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని నేపథ్యంలో సోమవారం కొండప్రాంత మహిళలు రోడ్డు ఎక్కి ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. వారి ఆందోళనకు మద్దతుగా సిపిఎం పశ్చిమ నగర్ కమిటీ కార్యదర్శి సత్యబాబు, నగర కమిటీ సభ్యులు ఎమ్.డి మస్తాన్, సిఐటియు నాయకులు ఎస్.ప్రసాద్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ కృష్ణానది కూత వేటు దూరంలో ఉన్న రామరాజ్యనగర్ ప్రాంత ప్రజలకు మంచినీరు సదుపాయం అందక ఇబ్బందులు పడుతున్న పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. వందల మెట్లు ఎక్కి దిగి మంచినీళ్ల తెచ్చుకోవడానికి ప్రజలు పడుతున్న ఇబ్బందులను వెంటనే గమనించి నీటి సమస్య పరిష్కరించాలని కోరారు. ప్రత్యేక పంపింగ్ బూస్టర్ ఏర్పాటు చేసి కొండ ప్రాంత ప్రజల ఇబ్బందుల్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాలకులకు పన్నులు పెంచడంపై, పెనాల్టీలు వేయడంపై ఉన్న శ్రద్ధ మంచినీటి సమస్యల పరిష్కరించడంలో చూపాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై స్పందించిన వాటర్ సప్లై అసిస్టెంట్ ఇంజనీర్ త్వరలో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. సోమవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం వద్ద జరిగిన గ్రీవెన్స్‌లో మున్సిపల్ కమిషనర్ ధ్యాన్‌చంద్‌కు స్థానికులతో కలిసి వినతిపత్రం అందజేశారు. దుర్గ, కుమారి, లక్ష్మి, నరసమ్మ పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో ఆందోళన చేస్తున్న మహిళలు

మామిడి రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - జి.కొండూరు : జిల్లా వ్యాప్తంగా సుమారు లక్షా పాతికవేల ఎకరాల్లో మామిడి సాగవుతుందని మామిడి సాగుపై 30 వేల రైతు కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పి.వి.ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జి.కొండూరులో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది వాతావరణం అనుకూలించడం వల్ల మామిడి పంట దిగుబడి ఆశాజనకగా ఉంది. అయితే కనీసం గిట్టుబాటు ధర లేని పరిస్థితి ఈ ఏడాది ఉందని ఆయన అన్నారు. జిల్లాలోని మైలవరం నియోజకవర్గంలోని జి.కొండూరు, రెడ్డిగూడెం, తిరువూరు నియోజకవర్గంలో ఎ.కొండూరు, గంపలగూడెం తదితర ప్రాంతాల్లో మామిడి సాగు అధికంగా అవుతుందని కానీ రైతులు గిట్టుబాటు ధర లేక నష్టపోయారని అన్నారు. పంటకు పట్టిన చీడపీడలతో కొందరు రైతులు నష్టపోగా కొందరు గిట్టుబాటు ధర లేక నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

చనుమోలు వెంకట్రావు వర్ధంతి

ప్రజాశక్తి - మైలవరం : మాజీ మంత్రి చనుమోలు వెంకటరావు 17వ వర్ధంతిని సోమవారం మైలవరంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మూడు బొమ్మల సెంటర్లో ఉన్న చనుమోలు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గం నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ వన్ అధ్యక్షులు దోనపాటి గిరిధర్ కుమార్, మాజీ డిసిసి ఉపాధ్యక్షులు రామకృష్ణ, పిట్టల నాగేశ్వరరావు, దుర్గారావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. **జి.కొండూరు :** జి.కొండూరు గ్రామంలో దివంగత నేత మాజీ మంత్రి చనుమోలు వెంకటరావు 17వ వర్ధంతి వైసిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలోని పులివాగు ఒడ్డున ఉన్న వెంకట్రావు విగ్రహానికి జి.కొండూరు ఎంపిపి వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జి.కొండూరు సర్పంచ్ మండల అరుణ, కెడిసిసి బ్యాంకు మాజీ వైస్ ఛైర్మన్ వేములకొండ రాంబాబు, వైసిపి సీనియర్ నాయకులు వేములకొండ సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** చనుమోలు వెంకట్రావు వర్ధంతిని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం ఫెర్రీ రోడ్లో ఉన్న ఆయన విగ్రహానికి అని కొండపల్లి మున్సిపాలిటీ టిడిపి నాయకులు నివాళులర్పించారు. కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ ఛైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, కౌన్సిలర్లు ఉన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్ చనమోలు వెంకట్రావు విగ్రహానికి నివాళులర్పించారు. సీనియర్ నాయకులు జువ్వా వాసు, చిలుకూరు సర్పంచ్ గొంది సురేష్, చనమోలు అభిమానులు నివాళులర్పించారు.

మైలవరంలో చనుమోలు వెంకట్రావు విగ్రహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

గ్రామాల్లో తొలి అడుగు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో 9వ వార్డు సీతారామపురంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరామ్ ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలు సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, ఇళ్ల పట్టాలు వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, ఎలమంచిలి రాఘవ, గింజుపల్లి రమేష్, కౌన్సిలర్లు పేరం సైదేశ్వరరావు, ఇర్రి నరసింహారావు, గొట్టే నాగరాజు, నకిరికంటి వెంకట్ నాయకులు కొరారు సత్యనారాయణ ప్రసాద్, మీసాల చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు. **విస్సన్నపేట :** విస్సన్నపేట మండలం తాతకుంట్ల పంచాయితీలో టిడిపి గ్రామ అధ్యక్షుడు పులపాక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికీ టిడిపి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి మండల అధ్యక్షులు రాయల సుబ్బారావు గ్రామ ప్రజలకు ఇంటింటికి ప్రత్యక్షంగా వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ పథకాల లబ్ధి గురించి రాబోవు సంక్షేమ పథకాల గురించి అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వీరమాచినేని కృష్ణ ప్రసాద్, కోలేటి.రంగారావు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు మేడా రాజశేఖర్, నియోజకవర్గ తెలుగు రైతు ఉపాధ్యక్షులు దమ్ములపాటి సాంబశివరావు, గంటా రాజేష్, లక్కనబోయిన పుల్లారావు కావిటి శ్రీను, రాంబాబు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులకు, వృద్ధులకు రూ.5 వేల విలువైన నిత్యావసర వస్తువులు పంపిణీ చేసినట్టు కర్లపాటి ట్రస్ట్ చైర్మన్ సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ట్రస్ట్ కార్యాలయంలో రామానంద సరస్వతి స్వామి ఆశీస్సులతో చిన్నారులతో పాటు వృద్ధులకు కూడా నిత్యావసర వస్తువులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి దేసు రాంచందర్ సహకరించగా శ్రేయస్సు సంస్థ ప్రతినిధి లక్ష్మి, ట్రస్ట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాధికారికి సన్మానం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల నుండి నందిగామకు బదిలీ అయిన గ్రంథాలయాధికారి అల్లూరి రామచంద్రుడును కంచికచర్ల గ్రంథాలయం సిబ్బంది, పాఠకులు ఘనంగా సత్కరించారు. గడచిన 3 సంవత్సరాలుగా అల్లూరి రామచంద్రుడు పాఠకుల మన్ననలు పొందారు. సోమవారం స్థానిక గ్రంథాలయంలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. కంచికచర్లకు బదిలీపై వచ్చిన వి.అమరేశ్వరి, నిర్వాహకులు అల్లూరి రామచంద్రుడును పూలమాలలు, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీడీసీ నిర్వాహకులు ఆవుల లక్ష్మీ నరసయ్య, ఉయ్యూరు శ్రీనివాసరావు, ఆర్, అంజలి, నాగరాణి, శ్రీలక్ష్మి, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పురుగుల మందులు పంపిణీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : గుంటుపల్లి గ్రామంలో పశుగ్రాస వారోత్సవాలు సందర్భంగా గుంటుపల్లి గ్రామ పాడి రైతులకు ఉచితంగా మినరల్ మిక్చర్, పురుగుల మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ హనుమంతరావు, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మోసేస్ వెస్లీ, నందిగామ అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణమూర్తి డాక్టర్ శ్రీనివాసరావు టిడిపి గుంటుపల్లి అధ్యక్షులు తిరుమలరావు, పాల్గొన్నారు.

వీధిలైట్ల సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ప్రత్యేక సమస్యపై దృష్టి పరిష్కరించాలనే నిర్ణయానికి కార్యాచరణ రూపొందించామని ప్రజల నుంచి వచ్చి వీధి దీపాల సమస్య పరిష్కారానికి కార్యాచరణ ప్రారంభించామని పట్టణ మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రతి నెలా ఒక ముఖ్యమైన అంశాన్ని ఎంచుకొని, దానిపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించే విధంగా మున్సిపాలిటీ కార్యాచరణను రూపొందించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఎక్కువగా ప్రజల నుంచి, మున్సిపల్ కౌన్సిలర్ల నుంచి వచ్చిన ఫిర్యాదులు స్ట్రీట్ లైట్లు (వీధి దీపాలు) వెలగటం లేదు, కొత్త లైట్లు అవసరం అనే విషయాలపై దృష్టి సారించామన్నారు. జగ్గయ్యపేట మున్సిపాలిటీ 30 వార్డు సామర్థ్యం గల 300 స్ట్రీట్ లైట్లు ప్రొక్యూర్ చేసిందని తెలిపారు. మంగళవారం నుండి వాటిని మౌంట్ చేసే ప్రక్రియ మొదలవుతుందన్నారు. వార్డుల్లో లైటింగ్ సంబంధిత సమస్యలుంటే వారు వారి వార్డు కౌన్సిలర్‌ని లేదా తనను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు.

వరినారు పరిశీలన

ప్రజాశక్తి-చల్లపల్లి : ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల శాస్త్రవేత్తల బృందం స్థానిక చల్లపల్లి మండలం లోని మాజేరు, లక్ష్మీపురం, పుచ్చగడ్డ గ్రామాలలో వరి నాడుమరులను పరిశీలించింది. వరి నారు మడులలో ఇనుము, జింకు ధాతు లోపములు అధికంగా ఉన్నాయని డాక్టర్ సుధారాణి రైతులకు తెలిపారు. నారుమడులలోని జింకు ధాతు లోప నివారణకు లీటరు నీటికి 2 గ్రా. జింకు సల్ఫేట్ ను పిచికారీ చేసుకోవాలని, ఇనుము ధాతు లోప నివారణకు లీటరు నీటికి 20 గ్రా. అన్నబేధి, 2 గ్రా. నిమ్మ ఉప్పు కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. చెరుకు పంటలో తెల్లదోమ ఉధతి అధికంగా ఉన్నదని, నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 50 మి.లీ లేదా అసిటామిప్రిడ్ 40 గ్రా. ఎకరానికి చొప్పున పిచికారీ చేసుకోవాలని రైతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కేవికే సస్యరక్షణ శాస్త్రవేత్త డా. రేవతి, సస్యపోషణ శాస్త్రవేత్త వెంకట లక్ష్మి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడసిటీ : దోషరహిత ఓటర్ల జాబితా రూపొందించడంలో బూత్ స్థాయి అధికారులదే కీలక పాత్ర అని పశ్చిమ నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ) ఏ రవీంద్రరావు అన్నారు. సోమవారం 79-విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించిన బూత్ లెవెల్ అధికారులకు నగరంలోని పొట్టి శ్రీరాములు చల వాది ఇంజనీరింగ్ కాలేజీలో ఈనెల 11వ తేదీ వరకు నిర్వహించే శిక్షణా తరగతులను ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఇఆర్వో) ఏ రవీందర్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థకు దోషరహిత ఓటర్ల జాబితా కీలకమన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతను ఓటర్లుగా నమోదు చేయాలని ,ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులకు లో ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటించాలన్నారు. జాబితాలో మరణించినవారు, వలస వెళ్లిన వారి ఓట్ల తొలగింపు కు సంబంధించి క్షేత్రస్థాయిలో ఒకటికి రెండుసార్లు పూర్తిస్థాయి విచారణ అనంతరమే నిబంధన ల ప్రకారం చర్యలు తీసుకోవలసి ఉంటుందన్నారు. రోజుకు 50 మంది బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఇఆర్వో ఏ. రవీంద్ర రావు అన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి షేక్. ఇస్మాయిల్ , బిఎల్ ఓలు హాజరయ్యారు.

మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌ను విజయవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఈ నెల 10వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టరేట్లోని తన ఛాంబర్ నుంచి జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి డిఇఓ, ఎంఈఓ, ఏపీవో, సీఆర్పీ లతో జిల్లాలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమం నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, దీని కోసం అధికారులందరూ సమన్వయం చేసుకుంటూ ఎటువంటి అంతరాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య బలమైన బంధాన్ని ఏర్పరచి, విద్యార్థుల విద్యా ప్రగతికి, పాఠశాలల అభివద్ధికి ఉమ్మడిగా కషి చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. విద్యార్థుల చేత వారి తల్లిదండ్రులకు ఆహ్వానం అందించాలని, అదే విధంగా పాఠశాల తరుపున కూడా వారికి ఆహ్వాన సందేశాలు పంపించాలని సూచించారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-విజయవాడ : ఎపిఎస్ఆర్‌టిసి బోర్డు సమావేశం మంగళవారం జరుగనున్న నేపథ్యంలో అర్టీసీ ఉద్యోగులకు సంభందించిన వివిధ సమస్యల పరిస్కారం కొరకు చైర్మన్‌కు, బోర్డు సభ్యులకు కార్మికపరిషత్ రాష్ట్ర అధ్యక్ష కార్యద ర్శులు ఎస్‌వి శేషగిరిరావు, వై శ్రీనివాసరావు సోమవారం వినతిపత్రం అందజేశారు. అర్టీసీలో వివిధ క్యాటగిరీలలో ఉన్న సుమారు 9000 పై చిలుకు ఖాళీలను భార్తీ చేసేవిధగా సిబ్బంది నియామకాలు చేపట్టాలని ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరారు. మెడికల్ అన్ఫిట్ అయిన డ్రైవర్ లకు ప్రత్యామ్నాయ ఉద్యోగ అవకాశం కల్పించే విషయాన్ని బోర్డు లో చర్చించి ఇప్పటికే ప్రత్యామ్నాయ ఉద్యోగాలకు అర్హతకలిగి ఎదురు చేసున్నవారికి వెంటనే అవకాశం కల్పించాలని కోరారు.మెడికల్ అన్ఫిట్ అయిన ఉద్యోగుల వారసులకు అమలులో ఉన్న ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. గతంలో వివిధ

వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

కారణాలతో నిలిచిపోయిన కారుణ్య నియామక అభ్యర్థుల విషయాన్ని సమీక్షించి వారి కుటుంబాలకు న్యాయం చేయాలనీ కోరారు. చైర్మన్ నారాయణతో పాటు వైస్ చైర్మన్ మునిరత్నం, కడప జోనల్ చైర్మన్ పూల నాగరాజు, విజయనగరం జోనల్ చైర్మన్ దున్ను దొర , విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు , నెల్లూరు జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి లను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. చైర్మన్‌ను కలిసినవారిలో అధ్యక్ష కార్యదర్సులతో పాటు రాష్ట కోశాది.కారి, బోర్డు మెంబెర్ కోసూరి సురేంద్ర తదితరు లున్నారు. .

జాబ్‌మేళాలు నిర్వహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ : ని ర ు ద్యో గ యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగావకాశాలు పొందేలా జాబ్ మేళాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఉపాధి మరియు శిక్షణ శాఖ అధికారులకు సూచించారు. స్వర్ణాంధ్ర 2047 దార్శనిక ప్రణాళికకు అనుగుణంగా దశల వారీ లక్ష్యాలను సాధించేందుకు కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇగ్నైట్ సెల్‌ను కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు మెరుగైన ఉద్యోగావకాశాలను కల్పించేందుకు జాబ్‌మేళాలను నిర్వహించాలన్నారు. అవసరమైన వారికి నైపుణ్య శిక్షణను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకునేలా విస్తృత పచారం కల్పించాలన్నారు. యువతకు సుస్థిర ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఈ ఏడాది ఇప్పటి వరకు 53 జాబ్ మేళాలను నిర్వహించి సుమారు 900 మందికి పైగా ఉపాధి అవకాశాలను కల్పించడం అభినందనీయమన్నారు. పదోవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, పీజీ పూర్తిచేసి అర్హత కలిగిన వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఈ నెలలో మోగా జాబ్‌మేళాను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. ఇగ్నైట్ సెల్ సందర్శనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఉపాధి కల్పన అధికారి సి. మధుభూషణ్‌రావు, ఉపాధి కల్పన అధికారి (ఒకేషనల్ అండ్ గైడెన్స్) వైఎస్ బ్రహ్మం, జిల్లా స్కిల్ డవలప్‌మెంట్ అధికారి ఎస్ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

10లోపు ఇకెవైసి చేయించుకోవాలి

ప్రజాశక్తి ఘంటసాల : ఘంటసాల మండలంలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ రైతులకు మద్దతునివ్వటానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నగదు బదిలీ పథకంకు 9643 మంది రైతులు అర్హులయ్యారని మండల వ్యవసాయాధికారిణి కె.పద్మజా రాణి సోమవారం తెలిపారు. వీరిలో 77 మంది రైతు సేవ కేంద్రం వద్ద ఈ నెల 10వ తేదీలోపు ఈ-కేవైసీ పూర్తి చేయించుకోవాలని అన్నారు. ఈ పథకంలో ఏదైనా ఇబ్బందులు ఉంటే రైతు సేవా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదిం చాలన్నారు.

అధ్వానంగా శ్రీరంగపురం-లంకపల్లి రోడ్డు

ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల మండ లంలోని శ్రీరంగపురం-లంకపల్లి రోడ్డు అద్వా నంగా తయారై ప్రయాణీకులు తీవ్ర ఇబ్బం దులు పడు తున్నారు. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే కష్టంగా ఉందని వాహ నదారులు అంటు న్నారు. రోడ్డంతా గుంతలు పడి వర్షం పడితే మరింత ఇబ్బందిగా ఉంటోందని అంటున్నారు. నాయ కులు, అధికారులు ఈ రోడ్డును బాగుచేయాలని వాహన దారులు కోరుతున్నారు.

రేపు జిల్లా స్థాయి లేజర్‌రన్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : కృష్ణా జిల్లా మోడ్రన్ పెంటాథ్లాన్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన ఉదయం 8 గంటలకు నిడమానూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో లేజర్ రన్ జిల్లా బాలబాలికల జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ అధ్యక్ష కార్యదర్శులు వెలగపూడి ఉజ్వల్, మరీదు నరేంద్ర బాబు సోమవారం తెలిపారు. అండర్-9 (2017)లో జన్మించినవారు అర్హులన్నారు. అలాగే అండర్-11 (2015-2016), అండర్-13 (2013-2014), అండర్-15 (2011-2012), అండర్-17 (2009-2010), జూనియర్స్ 17-19 (2006-2008), సీనియర్స్ 20-30 (1995-2005), మాస్టర్ ఏ 31-40 (1985-1994), మాస్టర్ బి 41-50 (1975-1984), మాస్టర్ సి 50 (1974 ఎర్లీయర్) సంవత్సరాల మధ్య జన్మించిన వారు అర్హులన్నారు. పోటీలో పాల్గొనేవారు ఆధార్ మరియు జన్మ ధవీకరణ పత్రాలను సమర్పించాలన్నారు. ఎంపికైన జట్లు ఈనెల 12వ తేదీ నరసరావుపేట కోడెల శివప్రసాదరావు స్టేడియంలో జరగబోయే ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల మోడరన్ పెంటాథ్లాన్ ఛాంపియన్షిప్ పోటీలకు పంపిస్తామని కార్యదర్శి నరేంద్ర తెలిపారు. వివరాలకు సెల్ 9441812694 నెంబరు ను సంప్రదించాలని కోరారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి ఘంటసాల : ఘంటసాలలోని శ్రీ బాల పార్వతీ సమేత జలధీశ్వర స్వామి దేవాలయానికి నార్త్ కెరొలినాలో ఉద్యోగం చేసే సంగుబట్ల వెంకట బాల శశిధర్, మాధురి దంపతులు ఆలయ అవసరాలకు లక్ష రూపాయలు అందించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ దంపతులు 8 ఏళ్ల క్రితం దర్శించినపుడు మొక్కుకున్న మొక్కులో భాగంగా సోమవారం వారి కుమార్తెలు రాగ సుగుణశ్రీ, ధన్వి మరియు కుమారుడు గుహన్ తో ఆలయానికి వచ్చి మొక్కు తీర్చుకున్నట్లు తెలిపారు. దేవాలయ అభివద్ధి కమిటీ నిర్వాహకులు గొర్రెపాటి వెంకట రామకష్ణ కు లక్ష రూపాయలు అందించి దేవాలయ అభివద్ధిలో ఉపయోగించాలన్నారు. తొలుత ఆలయ అర్చకులు దాలిపర్తి చలపతిరావు విశేష పూజలు నిర్వహించి ఆశీర్వదించారు.

'మీకోసం'లో 43 అర్జీలు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మీకోసం అర్జీల విషయంలో ఎటువంటి రాజీ లేదని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాల యంలో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యను విని సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తామనే నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు. జిల్లా నలుమూలల నుండి 43 అర్జీలు అందినట్లు ఎస్పీ కార్యాలయ అధికారులు తెలిపారు.

త్వరలో దివి మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : దివి మార్కెట్ కమిటీ పాలకవర్గం త్వరలో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు కమిటీ చైర్మన్ టిడిపి నేత కొల్లూరి వెంకటేశ్వరరావు

తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ మేరకు అగ్రికల్చరల్ మార్కెటింగ్ శాఖ జీవో విడుదల చేసిందని తెలిపారు. తనను చైర్మన్గా నియమిస్తూ రెండు నెలల క్రితం ప్రకటన విడుదల చేయగా అగ్రికల్చరల్ మార్కెటింగ్ శాఖ ఇందుకు సంబంధించిన జీవో సోమవారం విడుదల చేసినట్లు తెలిపారు. కాగా వైస్ చైర్మన్ గా జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబును సభ్యులుగా విశ్వనాథపల్లి సోమేశ్వరరావు, ఉప్పాల శివరాఘవ, వరప్రసాద్, తలసిల లలిత, పుప్పాల యేసు, షేక్ పర్వీన, మాతంగి వెంకటేశ్వరమ్మ, పిల్లి మల్లేశ్వరి, కొక్కిలిగడ్డ లక్ష్మి కుమారి, జరుగు ఆదినా రాయణ, కారంకి సరస్వతి, మంగళగిరి శ్రీనివాసరావు, విరాటి శిరీష, మేరకనపల్లి నరేష్ లను సభ్యులుగా నియమిస్తూ ఆఫీస్ ఆఫ్ ది డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ జీవో విడుదల చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు పార్టీ సీనియర్ నేత బోబ్బా గోవర్ధన్‌లు కొల్లూరు వెంకటేశ్వరరావు పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

తన గుర్తింపుకు సముచిత స్థానం కల్పించి నందుకు రాజనాల వీరబాబు కృతజ్ఞతలు తెలిపారు. దివి మార్కెట్ కమిటీ యార్డ్ వైస్ చైర్మన్గా అవకాశం కల్పించి నందుకు గాను ఆయన విలేకరులతో మాట్లాడారు. తనపై నమ్మకంతో తనకి పదవి అప్పగించిన జనసేన నాయకులు పవన్ కళ్యాణ్, అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

డాక్టర్ చింత రవికుమార్‌కు అవార్డు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : వరల్డ్ డాక్టర్స్ డే సందర్భంగా రూట్స్ ఫౌండేషన్ నిర్వహించిన రూట్ హెల్త్ సర్వీస్ అవార్డ్ ను ప్రముఖ నాచురోపతిక్ ఫిజీషియన్ డాక్టర్ చింత రవికుమార్ అందుకున్నారు. మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆక్టోరియంలో రూట్స్ హెల్త్ ఫౌండేషన్ రూట్స్ హెల్త్ సర్వీస్ అవార్డ్స్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ప్రముఖ సినీనటులు సుమన్, తూర్పు ఎంఎల్ఎ గద్దే రామ్మోహన్ చేతుల మీదుగా చింతా రామారావు ఈ అవార్డును అందుకున్నారు. అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని , మెరుగైన సమాజం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

కెబిఎన్ విద్యార్థికి అవార్డు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : తమ కళాశాల ఎన్‌సిసి విభాగానికి చెందిన 17 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సిసి క్యాడెట్ టిబిఎన్ శ్రీనివాస్‌కు ఎన్‌సిసి విభాగంలో ఉత్తమ క్యారెట్ అవార్డు లభించిందని ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. బీకాం మూడో సంవత్సరం చదువుతున్న శ్రీనివాస్ అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో అంకితభావంతో పనిచేసి, ఆంధ్ర, తెలంగాణ డైరెక్టర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ కోమోడోర్ నర్సింగ్ సైలాని చేతుల మీదుగా ఉత్తమ ఎన్‌సిసి క్యాడేట్ అవార్డును ఈనెల 2న విఆర్ సిద్ధార్థ కళాశాలలో అందుకున్నాడు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో అతనిని అభినందిస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ ప్రపంచ నదుల పరిరక్షణ, స్వచ్ఛభారత్, వరద సహాయక సేవా కార్యక్రమాలు, అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాలు మొదలైన అంశాల్లో శ్రీనివాస్ చూపించిన ప్రతిభకు చక్కటి గుర్తింపు లభించిందన్నారు. కళాశాల సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ కెప్టెన్ కెపిటి విజయభాస్కర్ ఆధ్వర్యంలో ఎన్‌సిసి విభాగం ఉత్తమ కనపరుస్తున్నట్లుగా చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్స్ పి.ఎల్ రమేష్, డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, డాక్టర్ కె.రామకృష్ణ శ్రీనివాస్‌ను అభినందించారు.

లారీ ఢీకొని ట్రాక్టర్ డ్రైవర్ మృతి

ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - వత్సవాయి : ఆగి ఉన్న ట్రాక్టర్‌ను లారీ ఢీకొనడంతో ట్రాక్టర్ డ్రైవర్ మరణించగా, ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన మండల కేంద్రమైన వత్సవాయిలో ఆదివారం జరిగింది. వత్సవాయి నుండి లింగాల వైపు వెళుతున్న ట్రాక్టర్ చిల్లకల్లు – వైరా రహదారిలో వత్సవాయిలోని శ్రీను హోటల్ వద్ద ఆగింది. వైరా నుండి వస్తున్న లారీ దానిని బలంగా ఢీకొట్టింది. దీంతో వత్సవాయికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ చల్లా వేణు (21) అక్కడికక్కడే మరణించాడు. వత్సవాయి గ్రామానికి చెందిన పెనుగొండ బాలు, రాయల రాంబాబు తీవ్రంగా గాయపడ్డారు. మరణించిన చల్లా వేణుకు భార్య, నాలుగు నెలల బాబు ఉన్నారు. వత్సవాయి ఎస్ఐ పి.ఉమా మహేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం వేణు మృతదేహాన్ని జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఖిల్లా ప్రధాన రహదారి 60 అడుగులు ఉండాలి

కలెక్టర్ లక్ష్మీశకు స్థానికుల వినతి

ప్రమాదకరంగా ఉన్న మలుపు ఇదే

కలెక్టర్‌కు విన్నవిస్తున్న స్థానికులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : దేశ, విదేశాల్లో ప్రత్యేక గుర్తింపు పొందుతున్న కొండపల్లి బొమ్మ ఔన్నత్యాన్ని నేటి తరానికి చాటిచెప్పేలా, భవిష్యత్తు తరాలకు వారసత్వ సంపదగా అందించాలనే ఉద్దేశంతో చేపట్టిన ఎక్స్‌పీరియన్స్ సెంటర్ పనుల త్వరితగతిన పూర్తిచేసి వీలైనంత త్వరగా పర్యాటకులకు అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశాలతో అధికారులు పనులు ప్రారంభించారు. ఇందులో భాగంగా కొండపల్లి ఖిల్లా(కోట) కు వెళ్లే ప్రధాన రహదారి విస్తరణ చేస్తున్న క్రమంలో ప్రభుత్వ లెక్కల ప్రకారం ఉన్న 60 అడుగుల రోడ్డు ను ఏర్పాటు చేయాలని స్థానికులు అధికారులు కోరారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ కొండపల్లి కోటకు వెళ్లేందుకు రాకపోకలకు అందరికీ మెయిన్ రోడ్డు ప్రభుత్వ లెక్కల ప్రకారం 60 అడుగులు రోడ్డుగా ఉందని అన్నారు. కానీ రోడ్డు ప్రస్తుతం వెడల్పు చాలా తక్కువగా ఉందని ఖిల్లా రోడ్డు ప్రస్తుతం బాగా అభివద్ధి చెందుతున్న క్రమంలో జనాభా సంఖ్య బాగా పెరిగి రోడ్డు వెడల్పు చాలటం లేదన్నారు. కొండమీద కోటకు వెళ్లే క్రమంలో కుడిపక్క మురుగు కాలువలు కట్టి అభివృద్ధి చేశారు. కానీ ఎడమ పక్క ప్రభుత్వం వారి నిర్ణయించిన 60 అడుగుల వెడల్పును ఎక్కడ వరకు అని నిర్ధారించలేదు. ఉన్న కొద్దిపాటి అతి తక్కువ వెడల్పు రోడ్డుకు మురికి కాలువల కట్టడానికి ప్రయత్నిస్తున్న అధికారులకు రాబోయే రోజుల్లో జనాభా పెరిగినప్పటికీ పెరిగిన జనాభా అవసరాలకు తగ్గట్టుగా రోడ్డు వెడల్పు లేదని ప్రభుత్వం వారు సర్వే లెక్కల ప్రకారం 60 అడుగుల రోడ్డు తప్పనిసరి అని ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని రోడ్డు విస్తరణ జరపాలని కోరారు. ఖిల్లా రోడ్డు కోటకు వెళ్లే ప్రధాన రోడ్డు మొదట్లోనే మెలిక ఉందని దీనివలన ప్రమాదాలు జరుగుతున్నాయని, ఆ రోడ్డును వెడల్పు చేసి కోటకు వెళ్లే రోడ్డు సక్రమంగా ఉండేలా నిర్మాణం చేపట్టాలని కోరారు.

సత్కారం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కళాశాల అభివృద్ధితో పాటు, విద్యార్థుల ఉన్నతికి ఎంతో కృషి చేశారని శారద ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి కుందా రామ నారాయణ అన్నారు. శాతవాహన కళాశాల విశ్రాంత గణిత శాఖాధ్యక్షులు అత్మూరి మల్లికార్జున శర్మ 80 వసంతాల వేడుక గాంధీనగర్‌లోని కళ్యాణ మండపంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు విద్యావేత్తలు, నగర ప్రముకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శారద కళాశాల సెక్రటరీ కుందా రామ నారాయణ మల్లికార్జున శర్మకు పుష్ప గుచ్ఛం, జ్ఞాపికను అందచేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శారద ఎడ్యుకేషనల్ సొసైటీ కమిటీ సభ్యులు అర్చన, ప్రసాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర శర్మ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ పలువురు పాల్గొన్నారు.

టాటా ఏస్ ప్రో ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వాణిజ్య వాహన తయారీదారు అయిన టాటా మోటార్స్ సరికొత్త టాటా ఏస్ ప్రోను ప్రారంభించిందని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరీష్ ఒక ప్రకటనలో తెలిపారు . కార్గో మొబిలిటీలో కొత్త మైలురాయిని సృష్టిస్తూ, చిన్న కార్గో మొబిలిటీలో పరివర్తన యుగానికి నాంది పలికింది అన్నారు. కేవలం రూ.3.99 లక్షల సాటిలేని ప్రారంభ ధరతో, టాటా ఏస్ ప్రో అత్యంత సరసమైన నాలుగు చక్రాల మినీ ట్రక్ అన్నారు. ఇది అసాధారణ సామర్థ్యం, సాటిలేని బహుముఖ ప్రజ్ఞ, ఉన్నత విలువను అందిస్తుందని తెలిపారు. కొత్తతరం వ్యవస్థాపకులకు సాధికారత కల్పించడానికి రూపొందించబడిన టాటా ఏస్ ప్రో పెట్రోల్, రెండు రకాల ఇంధనం (సీఎన్జీ ప్లస్ పెట్రోల్), ఎలక్ట్రిక్ వేరియంట్లలో లభిస్తుంది.అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న టాటా మోటార్స్ 1250 వాణిజ్య వాహనాల అమ్మకాల టచ్ పాయింట్లలో లేదా టాటా మోటార్స్ ఆన్‌లైన్ అమ్మ కాల ప్లాట్‌ఫామ్ అయిన ఫ్లీట్ వెర్స్‌లో కస్టమర్లు తమకు నచ్చిన ఏస్ ప్రో వేరియంట్‌ను బుక్ చేసుకోవచ్చని టాటా మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరీష్ వాఘ్ తెలిపారు.

ఆచార్య దొణప్ప శతజయంతి బుక్ లెట్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రసిద్ధ సాహితీవేత్త, తెలుగు విశ్వవిద్యాలయం తొలి ఉపకులపతి, నాగార్జున విశ్వవిద్యాలయం విశ్రాంత రిజిస్ట్రార్ ఆచార్య తూమాటి దొణప్ప శతజయంతి ప్రారంభ వేడుకల్లో భాగంగా విజయవాడ పి.బి.సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సెమినార్ హాల్లో సోమవారం విశిష్ట తెలుగు దిగ్దర్శనం పేరుతో బుక్ లెట్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ ఆచార్య రాజేష్ సి.జంపాల, కళాపోషకులు గోళ్ల నారాయణ రావు, విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ గుమ్మా సాంబశివరావు, అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాసకృష్ణ, డాక్టర్ సత్రీ పాల్గొన్నారు.

పోక్సో కేసులో నిందితుడికి జైలు

ప్రజాశక్తి - విజయవాడ : బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి 5 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, రూ.4వేలు జరిమానాను పోక్సో కోర్ట్ జడ్జ్ వి.భవానీ సోమవారం విధించారు. నున్న పోలీసు స్టేషన్ పరిధిలో తన కుటుంబంతో కలిసి జీవిస్తున్న ఫిర్యాది రోజులాగే తన పెద్ద కుమార్తె (6)ను ఇంటి దగ్గర వదిలి పనికి వెళ్లగా ఇంటి బయట ఆడుకుంటున్న బాలికతో అదే ఏరియాకు చెందిన యువకుడు ఊరదండం సింహాచలం (25) అసభ్యంగా ప్రవర్తించాడు. గమనించిన ఇంటిపక్కన మహిళ గద్దించడంతో అక్కడ నుండి యువకుడు పారిపోయాడు. గత నున్న ఎస్ఐ రాజు పోక్సో యాక్ట్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సింహాచలంపై నేరం రుజువైనందున సోమవారం విజయవాడ పోక్సో కోర్ట్ జడ్జి వి.భవానీ నిందితుడికి జైలు శిక్ష, జరిమానా విధించారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.కృష్ణవేణి, సి.ఎం.ఎస్. ఇన్‌స్పెక్టర్ జగదీశ్వరరావు, నున్న సిఐ కృష్ణ మోహన్, సిఎంఎస్ సిబ్బంది పర్యవేక్షణలో 9 మంది సాక్షులను విచారించారు.

12న అర్ధరాత్రి నుంచి పారిశుధ్య కార్మికుల సమ్మెలోకి

ఈ నెల 9న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి - ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు

విజయవాడలో మానవహారంగా నిరసన తెలుపుతున్న కార్మికులు

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచకపోతే ఈ నెల 12న అర్ధరాత్రి నుంచి పారిశుధ్య కార్మికులను కలుపుకొని నిరవధిక సమ్మెకు దిగాల్సి వస్తోందని, తదుపరి జరగబోయే అసౌకర్యానికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె సోమవారానికి 13వ రోజుకు చేరింది. మానవహారంతో కార్మికులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కార్మికులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల పోరాటం విజయవంతం అయిందన్నారు. మానవహారాలు సోమవారం అన్నిచోట్ల నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలి ఇంజనీరింగ్ కార్మికుల జీతాల్ని 36వ జీవో ప్రకారంగా రూ.15 వేలను, రూ.21వేలు, రూ.18500లను రూ.24,500 లకు పెంచాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ యూనియన్ నగర గౌరవ అధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ అడిగిన గడువు ఇంకా రెండు రోజులు మిగిలి ఉందని, ఈ రెండు రోజుల్లో ప్రభుత్వం నుంచి వార్త చెబుతారని, లేని పక్షంలో 12వ తారీకు అర్ధరాత్రి నుండి ఇంజనీరింగ్ కార్మికులకు మద్దతుగా పారిశుధ్య కార్మికులను, వెహికల్ డిపో డ్రైవర్లు, క్లీనర్లను, డ్రైనేజీ, కార్మికులను సమ్మెలోకి దించుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షుడు ఎస్.జ్యోతి బాస్, కోశాధికారి డి.స్టీఫెన్ బాబు, వాటర్ సెక్షన్ బాధ్యులు నల్ల శ్రీను, శివ, నారాయణ, సైదులు, పార్క్ సెక్షన్ బాధ్యులు టీ.చిన్న, వెంకట్రావు, స్వరూప, వెహికల్ డిపో మెకానిక్ సెక్షన్ బాధ్యులు దుర్గాప్రసాద్, కోటేశ్వరరావు, కిషోర్ నగర ఉపాధ్యక్షురాలు టి.తరపతమ్మ ,ఎం. బుజ్జమ్మ, నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.ప్రవీణ్, వి.సాంబులు ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

పనిముట్లు తో కార్మికులు నిరసన ప్రదర్శన

నందిగామ : నందిగామ మున్సిపల్ కార్యాలయం ఎదుట 3వ రోజు కార్మికులు సోమవారం పనిచేసే పనిముట్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికుల్లో సమ్మెకు సిపిఎం నాయకులు వల్లూరు రవి శేఖర్, ఎం.శ్రీనివాస్ మద్దతు తెలిపారు. ఇంజనీరింగ్ కార్మికులందరికీ జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు పరిమి రవి అధ్యక్షులు, కార్యదర్శి శ్రావణ్ కుమార్, కోశాధికారి కండెల శీను, సహాయ కార్యదర్శి దారెల్లి అశోక్,బ్రహ్మం, వంశీ,దాసు, రవి, తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో పనిముట్లతో నిరసన తెలుపుతున్నకార్మికులు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.